అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 280 | 21-11-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## కేటీఆర్‌కు బిగ్ షాక్




ఫార్ములా కారు రేసు కేసు

విచారణకు గవర్నర్ అనుమతి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## కెటిఆర్‌పై అక్రమ కేసులే రేవంత్ లక్ష్యం



రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వా మికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని ఆయన విమర్శించారు.

వి వ రా లు 2లో..

## గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం



గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం

సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది.

## బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

- 27 మంది మంత్రులు కూడా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్
- హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

2

బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి.



## దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ





వార్త 2లో

- దేశవ్యాప్తంగా పంపిణీ పరిశీలించాలని సూచన
- అవసరమైతే అధ్యయనం చేయాలి
- పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి
- కేంద్రమంత్రితో సిఎం రేవంత్



దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు.

## 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం



బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు

మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే బండి సంజయ్ గురువారం నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే.ఆ సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.



## సిగాచి మృతుల కుటుంబాలకు ధోకా

7

వారికి ఇస్తాన్న కోటి పరిహారం ఏమైంది డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా కాలయాపన తక్షణం ఆదుకోవాలంటూ సిఎంకు హరీష్ రావు లేఖ

## కెటిఆర్, గోరటిలపై ఎన్నికల కేసు కొట్టివేత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నల కు తెలంగాణ హైకోర్టులో ఊరట దొరికింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో వారిద్దరిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన కేసులో ఊరట లభించింది. 2023 ఎన్నికల సమయంలో తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద ఇంటర్వ్యూలు చేశారని కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారనీ పోలీసులు కేసు పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ప్రభుత్వ పథకాలపై గోరెటి వెంకన్నను కేటీఆర్ ఇంటర్వ్యూ చేశారని విచారణ సందర్భంగా పోలీసుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చే విధంగా ఆ ఇంటర్వ్యూ ఉందని తెలిపారు. అయితే, రాజకీయ లబ్ది కోసమే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్, గోరెటి వెంకన్నపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.



## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

6

పోచారం, అరికెపూడిలతో ముగింపు

దానం, కడియంలకు మరోమారు నోటీసులు

## తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

6



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం

అమరావతి అక్షరకలం ప్రతినిధి

నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రాబోయే 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశాలు ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు తుపాను ప్రమాదం పొంచి ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ వాయుగుండంగా బలపడే అవకాశముందని పేర్కొన్నారు. కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే 24 గంటల్లో ప్రకాశం, బాపట్ల, కృష్ణా, తిరుపతి, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడవచ్చని తెలిపారు. శని, ఆదివారాల్లో ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు.

# కేటీఆర్‌కు బిగ్ షాక్

## ఫార్ములా కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ. 54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్లు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ. 54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్ఎండీఏ రూ. 12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ భరించింది.

# కెటిఆర్‌పై అక్రమ కేసులే రేవంత్ లక్ష్యం

### రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారు. కేటీఆర్‌కు అండగా ఉంటాం అని హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తుండటం దుర్మార్గం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం.స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

### గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం

### సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వ హణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహ రించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్ర పతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశిరచింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ

### దేశవ్యాప్తంగా పంపిణీ పరిశీలించాలని సూచన

### అవసరమైతే అధ్యయనం చేయాలి

### పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి

### కేంద్రమంత్రితో సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

### వ్యక్తిగత హాజరు తో పూర్తయిన లాంఛనం

### జగన్ రాకతో అభిమానుల హల్‌చల్

హైదరాబాద్,

అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు.

# బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

### 27 మంది మంత్రులు కూడా ప్రమాణం

### ప్రమాణం చేయించిన గవర్నర్

### హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

పాట్నా, అక్షరకలం ప్రతినిధి



బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.



## అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ శిల

**అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా గుర్తింపు**

**రోవర్ పంపిన చిత్రాలపై మరిన్ని పరిశోధనలు**

**న్యూయార్క్,**

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. ఈ రాయి మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నది. శాస్త్రవేత్తలు 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్సాక్సలా' అని నామకరణం చేశారు. ప్రస్తుతానికి ఈ రాయిని ఎలియన్ రాక్‌గా పేర్కొంటున్నారు. ఈ రాయిని సెప్టెంబర్ 19న గుర్తించారు. నాసా పెర్సెవరెన్స్ రోవర్ పంపిన ఈ రాయిని చూసి నాసా శాస్త్రవేత్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోవర్ జెజెరో క్రేటర్ సమీపంలోని వెర్నోడెన్ ప్రాంతంలోని రాళ్లపై అధ్యయనం జరుపుతున్నది. రోవర్ మాస్ట్‌క్యామ్-జెడ్ కెమెరా ఈ రాయిని గుర్తించి ఫొటో తీసింది. ఈ ఫొటోను నాసా బ్లాగ్ పోస్ట్‌లో షేర్ చేసింది. ఫిప్సాక్సలా మరో సౌర వ్యవస్థకు చెందింది కావొచ్చునని తెలిపింది.ఈ రాయి చిన్న డెస్క్‌ను పోలి ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. మరో సిద్ధాంతం ఏంటంటో ఇది ఉల్కాపాతం ఫలితంగా కూడా వచ్చి ఉండవచ్చుని పేర్కొంటున్నారు. క్యూరియాసిటీ రోవర్ 2014లో రెండు మీటర్ల వెడల్పు లెబనాన్ ఉల్కను, 2023లో కాకో ఉల్కను గుర్తించింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు జెజెరో క్రేటర్‌లో ఇలాంటి లోహాలను గుర్తించాలని ఆశించారు. ఈ రాక్‌ను నాసా పరిశోధకుల బృందం గతవారంలో నిశితంగా పరిశీలించింది. రాయి ఆకారం, పరిమాణం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని రాళ్లతో పోలిస్తే భిన్నంగా ఉందని పేర్కొంది. పెర్సెవరెన్స్ రోవర్ సూపర్‌క్యామ్ లేజర్, స్పెక్ట్రోమీటర్లతో చేసిన విశ్లేషణలో ఈ రాయిలో ఐరన్, నికెల్ మూలకాలు ఎక్కువ సాంద్రతతో ఉన్నట్లుగా గుర్తించారు. అంగారకుడి ఉపరితలంపై ఇలాంటి మూలకాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహశకలాల కేంద్ర భాగాల్లో ఏర్పడే ఐరన్-నికెల్ ఉల్కలలో అధికంగా ఉంటాయి. ఈ క్రమంలో మరో సౌర వ్యవస్థ నుంచి మార్స్‌పైకి వచ్చి ఉండవచ్చుని నాసా అంచనా వేస్తున్నది.

## జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో కీలక పరిణామాం

**ఫైల్స్ విడుదల బిల్లుపై అధ్యక్షుడు ట్రంప్ సంతకం**

**వాషింగ్టన్,**

గతంలో అగ్రరాజ్యం అమెరికాను కుదిపేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కీలక ఫైల్స్ విడుదలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ ద్వారా వెల్లడించిన ట్రంప్.. ఈ సందర్భంగా డెమొక్రాట్లపై పలు ఆరోపణలు చేశారు. 'లైంగిక నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో డెమొక్రాట్లకు ఉన్న అనుబంధాల గురించి త్వరలోనే బయటపడవచ్చు. ఎందుకంటే నేను ఆ కేసుకు సంబంధించిన బిల్లుపై



సంతకం చేశానని ట్రంప్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి బాలికలు, యువతలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ డబ్బు ఆశ చూపించి ఇళ్లకు రప్పించి పలు అఘాయిత్యాలకు పాల్పడేవాడని అతడిపై ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు నిజమని తేలడంతో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే 2019లో అనుమానాస్పద స్థితిలో ఎప్‌స్టీన్ మరణించాడు. ఈ సెక్స్ కుంభకోణంలో ఎప్‌స్టీన్‌తో పాటు అమెరికాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయి.తన పరపతి పెంచుకోవడం కోసం జెఫ్రీ ఏళ్ల తరబడి టీనేజ్ అమ్మాయిలను ఎరగా వేశాడు. 2002-2005 మధ్య కాలంలో మైనర్ బాలికలను, యువతులకు డబ్బు ఆశ చూపించి తన మాన్‌హట్టన్ భవనం, పామ్ బీచ్ ఎస్టేట్, ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలతో 2019 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. ఇక అదే ఏడాది ఆగస్టు 10న మాన్‌హట్టన్ జైలు గదిలో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన సన్నిహితుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా, మాజీ అధ్యక్షులు, రాజకీయ, వ్యాపార వేత్తలు కూడా ఉన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. దీంతో ఎప్‌స్టీన్‌కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికా న్యాయశాఖ ఆదేశాలు ఇవ్వడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల బిల్లును మంగళవారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురాగా.. 427-1 ఓట్లతో ఆమోదం లభించింది. తర్వాత సెనెట్‌లో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించడంతో.. తాజాగా ట్రంప్ దానిపై సంతకం చేశారు. ఇక ఈ జాబితాలో పలువురి రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, బిజినెస్ అండ్ టెక్ టైకూన్స్, సినిమా వాళ్ల పేర్లు తెరపైకి వచ్చాయి.

## వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వసం

**గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం**

**సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం**

**రైతులు సేంద్రియ వ్యవసాయంతో సాగాలి**

**పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి**

**అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

**కడప,**

వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు.

# అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం

**అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం**

**వాషింగ్టన్,**

**భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది.**



దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రీయాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టీన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం కోసం రష్యా తమ ట్యాంకులపై లోహపు బోన్లను అమర్చిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు.
మొత్తం 93 మిలియన్ డాలర్ల ఆయుధాలను విక్రయించేందుకు భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ మిసైల్ వ్యవస్థలు, సంబంధిత హార్డ్‌వేర్‌ను అగ్రరాజ్యం అందించనుంది. దీంతోపాటు 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజె÷-టకైల్స్, ఇతర సైనిక పరికరాలను విక్రయించనుంది. తొలివిడతలో భాగంగా జావెలిన్ ఎఫ్‌జీఎం-148 మిసైల్స్, 25 జావెలిన్ లైట్‌వెయిట్ కమాండ్ లాంఛ్ యూనిట్స్ వంటి వాటిని భారత్‌కు అందించనుంది.

# సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

**ముందే దాచుకున్న అండాలతో ఎప్పుడైన గర్భం**

**ఉపాసనా కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి**

హైదరాబాద్,
టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే...ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌ను ఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లూయన్సెర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండింటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాద పూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత



మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన వల్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఓ ప్రముఖ గైనకాలజిస్ట్ స్పందిస్తూ .. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళు , ఎగ్ ఫ్రీజింగ్ గురించి సలహా ఇవ్వడం సులువే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి చివరకు విజయవంతంగా గర్భం దాల్చే అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యం
మచిలీపట్నంలో ధాన్యం సేకరణను పరిశీలించిన మంత్రులు

**మచిలీపట్నం,**

రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తు న్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## అదుపుతప్పి ప్రమాదానికి గురైన బస్సు

8మంది ప్రయాణజకులకు తీవ్ర గాయాలు

విజయవాడ,
మరో ట్రావెల్స్ బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపు తప్పిన బస్సు దానిని ఢీకొట్టింది. దీంతో ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద జరిగింది. కే. కావేరీ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ బస్సు హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్నది. ఈ క్రమంలో నందిగామ వద్ద జాతీయ రహదారిపై లారీని ఓవర్ టేక్ చేస్తుండగా బస్సుపై డ్రైవర్ అదుపు కోల్పోయాడు. దీంతో అది లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు ఎడమ వైపు నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని దవాఖానకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. కాగా, ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.


**ఫారం-7**

(చట్టం-30/2013లోని సెక్షన్ 19(1) లోని
సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)
తెలంగాణ ప్రభుత్వం.
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

**రూఢీ ప్రకటన**

గెజిట్ నెం.105/2025 తేది: 17.11.2025.

జిల్లా కలెక్టర్ యదాద్రి భువనగిరి
ఫైల్ నెం.జి4/3917/2025 తేది:11.11.2025
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), యదాద్రి భువనగిరి
ఫైల్ నెం. సి/1189/2/2017, తేది:10.11.2025.

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టరు యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి-భువనగిరి జిల్లాలో గుండాల మండలం వస్తకొండూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.0.36 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా ప్రయోజనార్థం JCRGLIP-Phase-III 24 R of L2 of Main Canal Package-7 Nawabpeta Reservoir నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావునయాదాద్రి-భువనగిరి జిల్లాలో గుండాల మండలం, వస్తకొండూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.0.36 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా ప్రయోజనార్థం JCRGLIP-Phase-III 24 R of L2 of Main Canal Package-7 Nawabpeta Reservoir నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

**షెడ్యూలు**

గ్రామం:వస్తకొండూర్ మండలం:గుండాల జిల్లా: యాదాద్రి భువనగిరి

| సర్వే నెం/ విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ/ ఇనాం | పట్టాదారు పేరు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు తండ్రి/ భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | చెట్లు రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 415 | ఖుష్కి/పట్టా | మెండే శంకర్ | మెండే శంకర్ | 0.04 | - |
| 0.36 | ఖుష్కి/పట్టా | నీరుడి శ్రీనివాస్ తండ్రి సత్తయ్య | నీరుడి శ్రీనివాస్ తండ్రి సత్తయ్య | 0.32 | - |
| | | | మొత్తం | 0.36 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళనందు చూసుకొనవచ్చును.

**ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్,**
ఆర్ అండ్ ఆర్, విభాగము-2, యాదాద్రి భువనగిరి యాదాద్రి భువనగిరి
ఇరిగేషన్ ప్రాజెక్ట్స్,
యాదాద్రి భువనగిరి జిల్లా.

DIPR RO 844/LA/PP-Publication/2025-26

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ !

**మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది.**

కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. సిద్దాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన



పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్ధాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్ల భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్ధానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్దాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

## ఐబొమ్మ కేసులో ఇడి ఆరా

**హైదరాబాద్,**

'ఐ బొమ్మ' కేసులోకి ఈడీ రంగంలోకి దిగింది. దీనికి సంబంధించి హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ రాసింది. ఐ బొమ్మ కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ కేసుకి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ రాసిన లేఖలో పేర్కొంది. ఇప్పటికే ఐ బొమ్మ యజమాని ఇమ్మడి రవి, అలియాస్ ఐబొమ్మ రవి బ్యాంక్ ఖాతా నుంచి రూ.3.5 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు.. విదేశీ బ్యాంక్ అకౌంట్ల నుంచి పెద్దమొత్తంలో రవి ఖాతాకు నిధులు బదిలీ అయినట్టు భావిస్తున్నారు. నెలకు రూ.15లక్షలు క్రిప్టో వాలెట్ నుంచి రవి ఖాతాకు బదిలీ అయినట్టు తెలుస్తోంది. వీటిపై ఈడీ దర్యాప్తు చేయనుంది. మరోవైపు.. ఈ కేసుకి సంబంధించిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐ బొమ్మ రవి నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఐ బొమ్మ, బప్పం టీవీ పేరు మీద 17 వెబ్సైట్లు నిర్వహించినట్లు గుర్తింపు. క్రిప్టో కరెన్సీ వాలెట్ నుంచి రవి ఎన్నారై ఖాతాలకు నగదు బదిలీ చేశాడు. ఐబొమ్మ రవిని పట్టించిన రెండు డొమైన్లు ఒక డొమైన్ అమెరికాలో.. మరొక డొమైన్ అమీర్‌పేట్‌లో రిజిస్టర్ చేసిన రవి. విదేశీ పౌరసత్వం తీసుకున్న ఐ బొమ్మ రవి. దేశ డిజిటల్ భద్రతకు రవి ప్రమాదకరం అని పోలీసులు తెలిపారు.

## ఐబొమ్మ రవిని ఎన్‌కౌంటర్ చేయాలి

**హైదరాబాద్,**

:మూవీ పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు రవిని ఎన్ కౌంటర్ చేయాలని ప్రముఖ నిర్మాత సీ. కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ మీడియా సమావేశం నిర్వహించింది. మూవీ పైరసీకి పాల్పడుతోన్న ఐబొమ్మ రవిని అరెస్ట్ చేసినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పారు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులు. అనంతరం ఛాంబర్ ప్రతినిధులు మూవీ పైరసీపై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మాత సీ. కల్యాణ్ మాట్లాడుతూ.. కోట్లు పెట్టి సినిమా తీస్తే పైరసీ చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైరసీతో మూవీ ఇండస్ట్రీకి వేల కోట్ల నష్టం వాటిల్లేలా చేసిన రవిని అరెస్ట్ చేసిన ప్రభుత్వానికి, పోలీస్ డిపా÷-టం÷-మెంట్ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పోలీస్ డిపా÷-టం÷-మెంట్?ను సినీ ఇండస్ట్రీ తరుపున త్వరలో సన్మానిస్తామని చెప్పారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోనే అత్యుత్తమంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని ప్రశంసించారు. ఐబొమ్మ సైట్ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు చాలా కష్టపడ్డారని కొనియాడారు. బడ్జె పెంచి సినిమా టికెట్ రేట్లు భారీగా పెంచుతున్నారని.. ఇది తప్పన్నారు. బ్జడెట్‌లో 90 శాతం ఆర్టిస్టులకి ఇస్తున్నారని.. ఆ భారం ప్రేక్షకుల మీద పడుతుందని అన్నారు. చిత్ర పరిశ్రమకు పెను సవాలుగా మారిన 'ఐబొమ్మ' పైరసీ వెబ్‌సైట్ కింగ్‌పిన్ ఇమ్మడి రవి అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. దమ్ముంటే నన్ను పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరిన రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చిన రవిని కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకుని కటకటాల్లోకి నెట్టారు.

## వైకాపా అధికార ప్రతినిధి కారుమూరు అరెస్ట్

**హైదరాబాద్,**

వైకాపా అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్‌రెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తాడిపత్రి పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. వెంకట్‌రెడ్డిపై ఏపీలో పలు కేసులు నమోదయ్యాయి. తిరుమల పరకామణి కేసులో ఫిర్యాదుదారు సతీశ్‌కుమార్ ఈనెల 14న తాడిపత్రి సమీపంలో రైల్వేట్రాక్ పక్కన హత్యకు గురయ్యారు. దీనిపై ఏపీ పోలీసుల దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరిం చడంతో పాటు సీఎం చంద్రబాబుపై వెంకట్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కర్నూలు బస్సు ప్రమాద ఘటన తర్వాత ఓ టీవీ ఛానల్ డిబేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం, సీఎంపై వెంకట్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తాడిపత్రి తెదేపా నేత ప్రసాదనాయుడు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా తాడిపత్రి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా కూకట్‌పల్లిలోని మెరీనా స్కైస్ అపార్ట్‌మెంట్‌లో కారుమూరు వెంకట్‌రెడ్డి ఉన్నట్లు గుర్తించారు. మంగళవారం ఉదయం అక్కడికి వెళ్లి అరెస్ట్ చేశారు.

## ఎపిలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

**ఇప్పటికే 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో నేటి వరకు 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం.. గత ఏడాదితో పోల్చితే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది ఈ సమయానికి లక్షా 81 వేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది.. క్షేత్ర స్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు.. గత ఏడాది 48 గంటల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ చేస్తే, ఈ ఏడాది 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం.. ఇప్పటి వరకు 560 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. అలాగే, 32 వేల 793 మంది రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అని మంత్రి నాదెండ్ల వెల్లడించారు.

ఇక, ఈ సారి 6 వేల 600 మంది కౌలు రైతుల నుంచి కూడా ధ్యానం కొనుగోలు చేశామని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. రైతులకి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రూ. 6 కోట్ల 34 లక్షల గన్ని బ్యాగ్స్ సిద్ధంగా ఉంచాం.. 32 వేల లారీలకు జీపీఎస్ అనుసంధానం చేసాం.. 50 వేల టార్పాలిలను సిద్ధం చేశాం.. ఇందులో 19 వేల టార్పాన్లను రైతు సేవ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నాం.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

## బస్సు యజమానులుగా మహిళలు

**హైదరాబాద్,**

తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామిణ మహిళల సాధికారత కోసం మరో అద్భుతమైన స్కీమ్ ప్రవేశపెట్టింది. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ కింద, మహిళల స్వయం సహాయక బృందాలకు మొత్తం 600 బస్సులు అందించనుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామిణ మహిళలు బస్సుల యజమానులుగా మారి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించే అవకాశం లభిస్తుంది. వారిని బస్సులకు యజమానులు చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధి కలుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇది మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేస్తూ, గ్రామిణ పేదరిక నిర్మూలనకు కీలకంగా నిలవనుందన్నారు. ఈ స్కీమ్ ప్రకారం, ఒక్కో బస్సు ధర సుమారు రూ.36 లక్షలు. మహిళా బృందాలు రూ.6 లక్షలు ఇన్వెస్ట్ చేస్తాయి. మిగిలిన మొత్తాన్ని కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తుంది. బస్సులు మహిళల యాజమాన్యంలో ఉంటాయి. కానీ, ఈ బస్సులను తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నడిపిస్తుంది. ప్రతి బస్సుకు నెలకు రూ.69,648 చెల్లిస్తుంది. ఇందులో రూ.19,648 ఆపరేషనల్ ఖర్చులకు, మిగిలినది లోన్ తిరిగి చెల్లింపునకు వాడతారు. ఇలా 7 సంవత్సరాలపాటు రిస్క్ లేకుండా స్థిర ఆదాయం లభిస్తుంది. కార్యక్రమం దశలవారీగా అమలవుతోంది. మొదటి దశలో 17 జిల్లాల్లో 151 మహిళా బృందాలు 151 బస్సులు పొందాయి. రెండో దశలో మిగిలిన 449 బస్సులు కొనుగోలు చేస్తారు. ఈ బస్సులు తెలంగాణలో అమలవుతున్న మహాలక్ష్మి స్కీమ్ కింద ఉచిత ప్రయాణాలకు సహాయపడతాయి. గ్రామిణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు అందేలా చేస్తాయి. ఇది ప్రైవేట్ బస్సులపై ఆధారపడకుండా, మహిళల యాజమాన్య బస్సులపై ఆధారపడేలా మార్చుతుంది. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా రూ.5 కోట్లు కేటాయించింది.

## కడపలో అన్నదాత సుఖీభవ

**కడప,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' కార్యక్రమంలో పాల్గొననున్నారు. అక్కడే రైతుల ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. సిఎం పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 1 గంటకు హెలికాప్టర్‌లో పెండ్లిమర్రికి చేరుకోనున్న సీఎం.. అనంతరం వెల్లటూరులోని మన గ్రోమోర్ ఎరువుల సెంటర్‌ను పరిశీలించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1.40 గంటలకు పెండ్లిమర్రిలో నిర్వహించే ప్రజావేదిక ప్రోగ్రాంలో చంద్రబాబు పాల్గొంటారు. బుధవారం నాడు సాయంత్రం 4.20 గంటలకు చిన్నదొరసారి పల్లెలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే, సాయంత్రం 5.15 గంటలకు వెల్లటూరులో పార్టీ స్థానిక నేతలతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 6.40 గంటలకు కడప ఎయిర్‌పోర్ట్ నుంచి సీఎం చంద్రబాబు విజయవాడకు తిరిగి పయనం కానున్నారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

**అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం**

**కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన**

**న్యూఢిల్లీ,**

జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు- 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేందప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ-1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ-2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి. కేటగిరీ-3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

## ఆపరేషన్ కగార్ విజయవంతం అయినట్లే

**అంతర్గత కలహాలతోనే మావోయిస్ట్ పార్టీ పతనం**

**గిరిజనుల సమస్యలపై పోరాటాలు ఆపలేం**

**ప్రొఫెసర్ హరగొపాల్ వ్యాఖ్య**

**హైదరాబాద్,**

:కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ సక్సెస్ అయినట్లే భావిస్తున్నామని పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. అగ్రనాయకులంతా హతం కావడం, ఉన్నవారు లొంగిపోవడం, మావోలకు ప్రజల్లో మద్దతు కరువవ్వడం వంటి కారణాలతో వారి ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు మరో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఈ ఘటనపై ప్రొ. హరగోపాల్ హైదరాబాద్‌లో స్పందించారు. 25 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులు ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో లేవన్నారు. అలాగే ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో వారికి మద్దతు లేదని చెప్పారు. మావోయిస్టు పార్టీ పూర్తిగా అంతమైనా ఆదివాసీల ఉద్యమాలు మాత్రం ఆగవని ప్రొ.హరగోపాల్ కుండబద్దలు కొట్టారు.పార్టీలోని భిన్నాభి ప్రాయాలు, విభేదాల వల్లే మావోయిస్టు పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఃాజ్యంలోని మార్పులు, ప్రజల్లో మావోయిస్టు పార్టీకి సపోర్ట్ లేక పోవడం కూడా ఒక కారణమని ప్రొ. హరగోపాల్ స్పష్టం చేశారు. మావోయిస్టుల్లో చీలికలు, విభేదాలు, అభిప్రాయ బేధాలు వలన మావోయిస్టు పార్టీ క్షీణించిందని చెప్పారు. కేంద్ర కమిటీ నేతలు.. ప్రభుత్వం ఎదుట లొంగుబాటుకు వారి వారి వ్యక్తిగత అభిప్రాయాలు,కారణాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు. మూడు రాష్ట్రాల పోలీసుల తోపాటు, కేంద్ర ప్రభుత్వం సైతం హిడ్మాపై ఫోకస్ పెట్టిందన్నారు. హిడ్మా అనే వ్యక్తి మావోయిస్టు పార్టీలో చాలా బలమైన నాయకుడని అభివర్ణించారు. పార్టీ కోసం ఏదైనా చేయగలిగిన సామర్థ్యం ఉన్న వ్యక్తి హిడ్మా అని ప్రొ.హరగోపాల్ స్పష్టం చేశారు. ఏదైనా లక్ష్యం నిర్దేశిస్తే పూర్తి చేయగలడనే ఒక బలమైన నమ్మకం హిడ్మాపై పార్టీలో బలంగా ఉందని తెలిపారు. ప్రభుత్వాలు టెక్నాలజీ, ఆయుధాలు, డ్రోన్లతో అటవీ ప్రాంతాలను జ్లలెడ పడుతున్నాయన్నారు. వాటిని మావోయిస్టు పార్టీ తట్టుకోలేక పోయిందని వివరించారు. మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలని కేంద్రం నిర్ణయించింది. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులు ప్రాబల్యం ఉన్న ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో భద్రతా బలగాలతో జ్లలెడ పడుతోంది. దీంతో వివిధ సందర్భాల్లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు అగ్రనేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే వందలాది మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఏపీలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం పదుల సంఖ్యలో మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతాలకు తరలించి విచారిస్తున్నారు.

## నిండుగర్భిణి మృతి

**తట్టుకోలేక భర్త ఆత్మహత్య**

**శోకసంద్రంలో కుటుంబం**

**హైదరాబాద్,**

సంతానం కలగాలని ఐవీఎఫ్ చికిత్స తీసుకుని, కవల పిల్లల కోసం ఆనందంగా ఎదురుచూస్తున్న ఆ దంపతుల జీవితం, కొద్ది గంటల్లోనే విషాదాంతమైంది. కడుపులోనే కవలలు కన్నుమూయడంతో ఆ షాక్‌కు తట్టుకోలేక నిండు గర్భిణి అయిన భార్య కూడా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. అయితే ప్రేమగా చూసుకున్న భార్య, కలలుగన్న కవలలు కనుమరుగు కావడంతో ముత్యాల విజయ్ అనే యువకుడి గుండె పగిలిపోయింది. శోకసంద్రంలో మునిగిన ఆ భర్త తన జీవితం ఇక శూన్యమని భావించి, శంషాబాద్‌లోని తమ ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడిన హృదయ విదారక ఘటన ఆ ప్రాంతాన్ని కన్నీటిలో ముంచేసింది. బెంగళూరుకు చెందిన ముత్యాల విజయ్ (40), అతని భార్య శ్రావ్య (35) ఏడాదిన్నర కిందట శంషాబాద్‌కు వలస వచ్చి స్థిరపడ్డారు. విజయ్ ఎయిర్‌పోర్టులో ఉద్యోగం చేస్తున్నాడు. సంతానం లేని ఈ దంపతులు ఐవీఎఫ్ చికిత్స తీసుకోవడంతో భార్య గర్భం దాల్చారు. అందులోనూ కవలలు పెరుగుతున్నారని తెలియడంతో వారి ఆనందానికి అవధులు లేవు. దాదాపు ఎనిమిది నెలల గర్భిణి అయిన శ్రావ్యతో ఆ ఇల్లు సంతోషంతో నిండిపోయింది. కవలల రాక కోసం ఇద్దరూ ఎన్నో ప్రణాళికలు వేసుకున్నారు. అయితే, 16వ తేదీ రాత్రి, శ్రావ్యకు అకస్మాత్తుగా కడుపు నొప్పి మొదలైంది. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే అత్తాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు చెప్పిన విషయం ఆ దంపతులకు పిడుగుపాటు లాంటిది. గర్భంలో పెరుగుతున్న కవలలు ఇద్దరూ మృతి చెందారని వైద్యులు ధృవీకరించారు. ఈ వార్త తెలుసుకుని తట్టుకోలేక శ్రావ్య అక్కడే స్పృహ కోల్పోయింది. మెరుగైన వైద్యం కోసం ఆమెను గుడిమల్కాపూర్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## హార్దిక్ రీ-ఎంట్రీ ఇవ్వనున్నడా?

భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ మొదలవ్వడానికి ఇంకో రెండు వారాల కన్నా తక్కువ సమయమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ త్వరలోనే వన్డే, టీ20 జట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్ ద్వారా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత సొంత గడ్డపై వన్డేలు ఆడబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు వస్తారు, అలాగే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వస్తారా అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. చాలా రోజుల తర్వాత హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి సౌతాఫ్రికా సిరీస్‌లో వన్డే, టీ20 ఫార్మాట్‌లలో ఆయన తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడి,




టెస్ట్ క్రికెట్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. వన్డే జట్టులో కూడా చోటు దక్కించుకోవచ్చు. భారత వన్డే జట్టులో ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రారంభిస్తారు. గిల్ సౌతాఫ్రికా టెస్టుకు గాయపడ్డా, వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఆడతారు. నాలుగో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమవ్వడంతో ఆయన స్థానంలో ఎవరు వస్తారనేది ఆసక్తికరం. నాలుగో స్థానానికి వికెట్



కీపర్ రిషబ్ పంత్ మంచి ఎంపికగా మారే అవకాశం ఉంది. జస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో ఆడుతున్నందున, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకుని టీ20 సిరీస్‌లో తిరిగి వచ్చే అవకాశం ఉంది. భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మొదటి వన్డే నవంబర్ 30న మధ్యాహ్నం 1:30 గంటలకు రాంచీలో జరగనుంది. ఆ తర్వాత రెండో వన్డే మ్యాచ్ డిసెంబర్ 3న అదే సమయానికి అంటే మధ్యాహ్నం 1:30 గంటలకు రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే డిసెంబర్ 6న మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నంలో జరగనుంది. మూడు మ్యాచ్‌లూ మధ్యాహ్నం 1:30 గంటలకే మొదలవుతాయి.

## స్పిన్నర్ అమిత్ శుక్లా విధ్వంసం

రంజీ ట్రోఫీలో హర్యానా జట్టు అమిత్ శుక్లా అనే డేంజరస్ ప్లేయర్‌ను ఎదుర్కోలేక చతికిల పడింది. అవును, ఈ ఎడమచేతి వాటం బౌలర్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో మొత్తం హర్యానా జట్టు 111 పరుగులకే ఆలౌట్ అయింది. అమిత్ శుక్లా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 27 పరుగులకు 8 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆటగాడు తన ఐదు వికెట్లను కేవలం ఐదు ఓవర్లలోనే పడగొట్టాడు. ఈ ఐదు ఓవర్లలో అతను ఒక్క పరుగు కూడా ఇవ్వకపోవడం గమనార్హం. అమిత్ శుక్లా ఈ డేంజరస్ బౌలింగ్ కారణంగా, సర్వీసెస్ హర్యానాపై 94 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. జట్టు కేవలం 205 పరుగులకే పరిమితమైంది. అమిత్ శుక్లా రెండో బంతి నుంచే హర్యానాను ఇబ్బందుల్లోకి నెట్టాడు. మొదట ఓపెనర్ యువరాజ్ సింగ్‌ను 1 పరుగుకే అవుట్ చేశాడు. ఆ తర్వాత మయాంక్ శాండిల్య, యశ్వర్ధన్ దలాల్, ధీరు సింగ్, నిఖిల్ కశ్యప్‌లను అవుట్ చేశాడు. అమిత్ శుక్లా తన మొదటి 5 మెయిడెన్ ఓవర్లు వేసి ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత శుక్లా తన ఐదు వికెట్ల పరుగును పూర్తి చేసిన తర్వాత మరో మూడు వికెట్లు పడగొట్టాడు, కపిల్ హుడా, పార్థ్ శివ్, అన్షుల్ కాంబోజ్‌లను అవుట్ చేసి హర్యానాను 111 పరుగులకే ఆలౌట్ చేశాడు. అమిత్ శుక్లా 14 సంవత్సరాలు క్రికెట్ బంతిని ముట్టుకోలేదు. ఆ తర్వాత, అతను లక్నోలోని ఇండియన్ ఆర్మీ మైదానంలో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు. అమిత్ శుక్లా తండ్రి, స్వయంగా ఆర్మీ సైనికుడు,




తన కొడుకు క్రికెటర్ కెరీర్‌ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. అమిత్ శుక్లాకు 18 సంవత్సరాల వయసులో, అతనికి మోడలింగ్ ఆఫర్ వచ్చింది. కానీ అతను క్రికెట్‌ను ఎంచుకున్నాడు. అమిత్ శుక్లా కెరీర్ గురించి చెప్పాలంటే, అతని వయసు కేవలం 22 సంవత్సరాలు. 7 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 32 వికెట్లు పడగొట్టాడు. అతను 6 లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 6 వికెట్లు తీసుకున్నాడు. ఇంకా, అతను బ్యాటింగ్ కూడా చేయగలడు. అమిత్ శుక్లా ఇదే ప్రదర్శన కొనసాగిస్తే, అతను ఐపీఎల్‌లో కూడా తన ప్రదర్శనను చూసే అవకాశం త్వరలోనే రావొచ్చని తెలుస్తోంది.

## భారత్ ఛేదించలేకపోయిన స్వల్ప టార్గెట్స్

నగరంలోని ఈడెన్ గార్డెన్స్‌లో భారత్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. టీమిండియా విజయం సాధించడానికి కేవలం 124 పరుగులు మాత్రమే కావాలి. కానీ స్వల్ప లక్ష్యాన్ని భారత్ ఛేదించలేకపోవడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. సున్నా స్కోరు వద్ద యశస్వి జైస్వాల్, 1 పరుగుల వద్ద కెఎల్ రాహుల్ అవుట్ అయ్యారు. కేవలం ఒక్క పరుగుకే ఓపెనర్లకు కోల్పోయిన భారత్ నాల్గవ వికెట్ 38 స్కోరు వద్ద పడింది. దాంతో ఆశలు కోల్పోయారు. చిన్న టార్గెట్ కూడా కొండంతలా అనిపించింది. భారత్ మీద అత్యల్ప స్కోరును డిఫెండ్ చేసుకున్న జట్టు వెస్టిండీస్. టెస్ట్ క్రికెట్‌లో అత్యల్ప పరుగులను కాపాడుకుంటూ గెలిచిన జట్టు ఆస్ట్రేలియా, వారు ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేశారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ గెలవడానికి కేవలం 85 పరుగులు చేయాల్సి ఉంది, అయితే ఈ మ్యాచ్ చాలా సంవత్సరాల క్రితం 1882లో జరిగింది. భారత్‌పై అత్యల్ప స్కోరును కాపాడుకుంటూ గెలిచిన జట్టు వెస్టిండీస్. 1997లో కరీబియన్ జట్టు భారత్‌ను 81 పరుగులకు ఆలౌట్ చేసింది. ఈ మ్యాచ్‌లో లక్ష్యం 120 పరుగులు కాగా, ఇండియా ఈ మ్యాచ్‌లో 38 పరుగుల తేడాతో ఓడిపోయింది. మార్చి 27-31, 1997న జరిగిన ఆ మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు మాత్రమే చేశాడు. వివిఎస్ లక్ష్మణ్ మాత్రమే రెండంకెల స్కోరును సాధించాడు. లక్ష్మణ్ 19 పరుగులు చేయగా, సౌరవ్ గంగూలీ (8), అజారుద్దీన్ (9), ద్రవిడ్ (2), నవజ్యోత్ సింగ్ సిద్ధూ (3) తక్కువ స్కోరుకే అవుట్ అయ్యారు. భారత్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మొదటి టెస్ట్‌లో సౌత్ ఆఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 159 పరుగులు చేయగా.. ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో 189 పరుగులు చేసింది. 30 పరుగులు ఆధిక్యం సాధించింది. సౌత్ ఆఫ్రికా రెండో ఇన్నింగ్స్ 153 పరుగులకు ఆలౌటైంది. దాంతో భారత్ గెలవడానికి కేవలం 124 పరుగులు కావాలి. టీమిండియా విజయం నల్లేరుపై నడకే అని అంతా అనుకున్నారు. కానీ ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలర్లకు బాగా సహకరించింది. ముఖ్యంగా స్పిన్నర్లు చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన రెండో ఇన్నింగ్స్ లోనూ 4 వికెట్లు తీసి భారత్ నడ్డి విరిచాడు. దాంతో స్వల్ప టార్గెట్ చేధించలేక భారత్ 93 పరుగులకే ఆలౌట్ అయింది.

## మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలి

### మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. స్పిన్ పిచ్‌లను పక్కనపెట్టి సమతూకమైన వికెట్లపై ఆడాలని తెలిపాడు. స్పిన్నర్లతో కలిసి షమీ జట్టుకు విజయాలు అందిస్తాడని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌కు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌ను గంభీర్ తయారు చేయించగా భారత బ్యాటర్లు తడబడ్డారు. గింగిరాలు తిరిగిన బంతిని ఆడలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు. తాజాగా ఈ పరాజయం స్పందించిన గంగూలీ..




టీమిండియా తమ ప్రణాళికలను మార్చుకోవాలని సూచించాడు. 'గౌతమ్ గంభీర్ అంటే నాకు చాలా ఇష్టం. 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2007 టీ20 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా అతను ఇంకొన్నాళ్లు కొనసాగుతాడు. అయితే గంభీర్ టెస్ట్ మ్యాచ్‌ల కోసం మంచి పిచ్‌లు ఎంచుకోవాలి. టెస్ట్ జట్టులోకి మహమ్మద్ షమీని తీసుకోవాలి. భారత పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలపై గంభీర్ నమ్మకం ఉంచాలి. స్పిన్నర్లు, పేసర్లు కలిసి మ్యాచ్‌లు గెలిపిస్తారు. సమతూకమైన వికెట్లపై ఆడాలి. గంభీర్ ఈ విధంగా ఆలోచిస్తాడని ఆశిస్తున్నా. భారత బ్యాటర్లు 350-400 పరుగులు చేయకపోతే మ్యాచ్‌లు గెలవలేరు. ఇంగ్లండ్ పర్యటనలో భారత బ్యాటర్లు రాణించడంతోనే రెండు మ్యాచ్



గెలిచారు. గంభీర్ మంచి పిచ్‌లను ఎంచుకొని ఆటగాళ్లపై నమ్మకం ఉంచాలి. అంతేకాకుండా టెస్ట్‌లను ఐదు రోజుల్లో గెలవాలి కానీ మూడు రోజుల్లో కాదు'అని గంగూలీ చెప్పుకొచ్చాడు. 2023లో ఆఖరి మ్యాచ్ ఆడిన మహమ్మద్ షమీ.. ఫిట్‌నెస్ సమస్యలతో జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించినా ఇంగ్లండ్ పర్యటనతో పాటు వెస్టిండీస్, సౌతాఫ్రికాతో టెస్ట్‌ల సిరీస్‌లకు షమీని సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతోనే షమీని పరిగణలోకి తీసుకోలేదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. కానీ షమీ రంజీ ట్రోఫీలో 4 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టాడు.

## ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఘన సన్మానం





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:**

కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు, అవార్డు లభించిన సందర్భంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాకు ఈ అవార్డు రావడానికి కృషిచేసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, ప్రాజెక్టు డైరెక్టర్ కిషన్ ను సైతం ఆయన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది హెచ్‌ఆర్ రమేష్, ఏపీఓ నవీన్, గంగాభవాని, ఈసీ అనిల్, ఏ రాజమల్లు, సీఈవో లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, జిల్లా అధ్యక్షుడు నక్క రాజన్న, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


## నకిలీ బంగారంతో మోసాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

### తెలిసినట్టుగా పరిచయం చేసుకొని ఆ తర్వాత మోసం

### వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ నవంబర్ 20 అక్షర కలం**

అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని తక్కువ ధరకు ఎక్కువ బంగారం అందిస్తామని నకిలీ బంగారంను అంటగడుతున్న అంతర్ రాష్ట్రముఠాను మిర్యా లగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం డిఎస్పీ కార్యాలయంలో డిఎస్ పి రాజశేఖర్ రాజు నిందితుల వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కుడ్లిగి ప్రాంతంలోని హురులికలు కు చెందిన గోవిందప్ప తో పాటు లోహిత్, నాగప్ప, ప్రసన్న గంగప్ప లతోపాటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన మహేష్ లు ముఠాగా ఏర్పడ్డారు. వీరందరూ తక్కువ ధరకు బంగారం ఇస్తామంటూ నమ్మబలికి మోసం చేస్తున్నట్లు డిఎస్ పి తెలిపారు. గుర్తుతెలి యని వ్యక్తులను పరిచయం చేసుకుని ఫోను ద్వారా మాట్లాడుతూ సానీహిత్యం పెంచుకుంటారు. కొంతకాలం తర్వాత తమ వద్ద బంగారం ఉందని తక్కువ ధరకు విక్రయిస్తామని నమ్మ పలుకుతారు. అందులో భాగంగా మే నెల మొదటి వారంలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కారపు శ్యాంసుందర్ తన స్నేహితునితో కలిసి ఆంధ్రాకు వెళ్లి తిరిగి వస్తుండగా మిర్యాలగూడ పట్టణంలోని ఉషారాణి హోటల్ సమీపంలో ముఠా సభ్యులు పరిచయం చేసుకున్నారు. తదనంతరం తమ వద్ద బంగారు బిల్లలు (గుప్త నిధులు) ఉన్నాయని తక్కువ ధరకే అందజేస్తామని పేర్కొన్నారు. దీంతో శ్యాంసుందర్ ను



కర్ణాటక రాష్ట్రం హొస్ పేట జిల్లా బనికల్ ప్రాంతానికి రమ్మని ఆహ్వానించారు. అక్కడి కి వెళ్లిన శ్యాంసుందర్ కు కొన్ని బంగారు ఆభరణాలను ఇచ్చి పరీక్షించుకోవాల్సిందిగా సూచించారు. రెండు వారాల అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని ఉషారాణి హోటల్ వద్ద పావు కేజీ బంగారు నాణేలను 12 లక్షల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారు. బంగారాన్ని పరీక్షించుకుంటామంటే ఎవరికైనా తెలిస్తే ఇబ్బందులు పడతామని భయభ్రాంతులకు గురిచేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితుడు వాటిని పరీక్షించగా నకిలీవిగా తేలడంతో మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణపట్నం హోటల్ సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన కారులోని వ్యక్తి అనుమానాస్పదంగా అనిపించడంతో విచారించగా నకిలీ బంగారం వ్యవహారం బయటపడింది. దీంతో నిందితుని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు. మిగిలిన నలుగురు పరారీలో ఉండగా నిందితుల నుంచి 200 గ్రాముల నకిలీ నాణ్యాలు, ఐదు లక్షల రూపాయల నగదు తో పాటు ఏడు లక్షల విలువ కలిగిన కారును సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని చాకచక్యంగా నిందితుని పట్టుకున్న మిర్యాలగూడ టూ టౌన్ సిఐ సోమ నరసయ్య, సి సి ఎస్ సిఐ చంద్రశేఖర్, ఎస్ ఐ విజయ్ కుమార్ లను డీఎస్ పి అభినందించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

## పోచారం, అరికెపూడిలతో ముగింపు

## దానం, కడియంలకు మరోమారు నోటీసులు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

# తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

## తిరుచానూరులో పద్మావతి అమ్మవారి దర్శనం

## నేడు శ్రీవారిని దర్శించుకోనున్న ముర్ము



**తిరుమల,**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో



కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.



# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు.అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 20వ తేదీన మహిళా, శిశు, వికలాంగ వయో వృద్ధుల శాఖ, నల్లగొండ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సదనంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడారు.తల్లిదండ్రులు లేని 6 నుండి 18 సంవత్సరాల కలిగిన బాలికలకు బాలసదనం నందు ఆశ్రయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. బాలసదనం నందు ప్రభుత్వం కలిపిస్తున్నటువంటి వసతులను, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాలికలు ఉన్నత చదువు పూర్తి చేసి జీవితంలో స్థిరపడాలని పేర్కొన్నారు. బాలసదనం లో ఆశ్రయం పొందుతున్న అనాథ బాలికలకు పై తరగతులు చదువుకొనుటకు పాలిటెక్నిక్ కోర్స్ కు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం కల్పించబడటం జరుగుతుందని తెలిపారు. కావున బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఉన్నత విద్యాభ్యాసం చేయాలని తెలిపారు. ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. బాలికలంతా పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలసదనంలోని ఆశ్రయం పొందుతున్న బాలికలకు వివిధ ఆటల పోటీల్లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం బాలల హక్కులను కాపాడాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ కృష్ణయ్య, సభ్యులు వెంకన్న ఈ. భాస్కర్, కో ఆర్డినేటర్ హరిత బాల రక్ష భవన్, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ ఎన్. మనోజ్, సీడీపీవో నిర్మల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి గణేష్, సూపరింటెండెంట్ నాగలక్ష్మి, జిల్లా కో- ఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

## అంగన్వాడీ కేంద్రంలో సబ్బుల పంపిణీ



**అక్షరకలం - నల్గొండ టౌన్**

ఐఎన్టియూసి ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని 13వ వార్డులో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు సబ్బులు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి, ఐఎన్టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మొయినుద్దీన్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి. జమాలుద్దీన్, అంగన్వాడి రాష్ట్ర నాయకురాలు మల్లీశ్వరి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, అంగన్వాడి ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షురాలు దేవి రెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్ తో మహిళలు, పిల్లలకు భద్రత,భరోసా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:**

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాల విద్యార్థులకు జిల్లా షీ టీం, ఆల్ఫోర్స్ సంస్థ చైర్మన్ వి నరేందర్ రెడ్డి ఆద్వర్యంలో డ్రగ్స్, షీ టీం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా చట్టాల గురించి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి అదే విధంగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోక్సో యాక్ట్, జేజే యాక్ట్, మోటర్ వెహికల్ యాక్ట్, సోషల్ మీడియా, దాని




పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమ, కానిస్టేబుళ్లు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల తోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## లేనిపక్షంలో ప్రభుత్వంపై యుద్ధమే





**అక్షర కలం, మందమర్రి నవంబర్ 20:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, లేకుండా ఎన్నికల నిర్వహిస్తే ప్రభుత్వంపై యుద్ధమే నిర్వహిస్తామని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం బిసి సమాజ్ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బిసి సంఘాలతో బిసి లకు న్యాయంగా రావాల్సిన హక్కుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, పలువురు బిసి నేతలు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్లో ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ చేసి, 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం బద్దం చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 130 సార్లు రాజ్యాంగ సవరణలు చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103ను ఐదు రోజుల్లో సవరణ చేసి, 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలుగా బీసీలకు విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థలు, చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను గుర్తించి, 42 శాతం బిసి రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి, బీసీల పక్షాన నిలబడాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు శైలేంద్ర సత్యనారాయణ, మైనార్టీ నాయకులు ఎండి అబ్బాస్, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల సదానందం, పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు చిలగాని సుదర్శన్, నాయకులు ఒజ్జ సాగర్ బాబు, దూడపాక రాజేందర్, శనిగారపు జనార్ధన్, బిసి సమాజ్ నాయకులు వెన్నంపల్లి రవీందర్, అంకం సాగర్, శీలం మహేందర్, డాక్టర్ పోషం, కంది తిరుపతి, నస్పూరి తిరుపతి, పిల్లి మల్లేష్, బర్ల శేఖర్, రామసాని శేఖర్, బీసీ కుల సంఘాల నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 20:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, బిల్లులు పొంది, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ డిఈ మునీందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు గందె రాంచందర్ లు తెలిపారు. మండల పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గురువారం డిఈ మునిందర్ పరిశీలించగా, మండలంలోని చిర్రకుంట గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్ తో కలిసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి పనులు నిర్వహించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామెర బాలయ పాల్గొన్నారు.

# ధాన్యాన్ని రహదారులపై ఆరబెట్టి ప్రమాదాలకు కారకులు కావొద్దు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**అక్షరకలం - నల్గొండ టౌన్**

జిల్లాలో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరపోయడం వల్ల వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రైతులు ఎవరు కూడా ధాన్యాన్ని రహదారుల పైన ఆరబోసి ప్రమాదాలకు కారకులు కాకూడదని జిల్లా యస్పి ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లపై ప్రయాణించే వాహనాదారులు ధాన్యం రాసులను గమనించక ప్రమాదాలకు దారితీస్తున్నాయని వివరించారు. ప్రత్యేకంగా రాత్రి సమయంలో రోడ్లపై ధాన్యాన్ని ఉంచి, రాళ్లు పెట్టడం, నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనబడక, వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనలు మానవ ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని



పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టే సమయాల్లో రహదారుల పై కాకుండా ఇతర సముచిత ప్రదేశాలను ఆరబెట్టుకుంటూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# సిగాచి మృతుల కుటుంబాలకు ధోకా

### వారికి ఇస్తాన్న కోటి పరిహారం ఏమైంది

### డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా కాలయాపన

### తక్షణం ఆదుకోవాలంటూ సిఎంకు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,

సిగాచి బాధితులకు ఇస్తామన్న కోటి పరిహారం హామీ ఏమైందని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నాలుగు నెలలు గడిచినా సిగాచి బాధితులకు పరిహారం అందకపోవడంతో.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఇచ్చింది 26 లక్షలే.. ప్రభుత్వం బాకీ పడింది 74 లక్షలు.. ఇది ముఖ్యమంత్రి మాట తప్పడం కాదా? అని హరీశ్ రావు నిలదీశారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ డబ్బులను కూడా ప్రభుత్వం ఇప్పించే నష్టపరిహారంలో చూపించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గారు నిస్సిగ్గుగా బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం అని ప్రకటించడం అత్యంత శోచనీయం అన్నారు.. చికిత్స ఖర్చులను పరిహారంలో కోత విధించడం అమానవీయం. ఆచూకీ దొరకని 8 మందికి డెత్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గం. సిగాచి యాజమాన్యానికి అధికారులు ఏజెంట్లుగా మారారు. బాధితులను చీదరించుకోవడం దారుణం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కేంద్రం ప్రకటించిన రూ. 2 లక్షలు ఇప్పించే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? హైకోర్టు మొట్టికాయలు వేసినా యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదు? తక్షణమే కోటి పరిహారం చెల్లించాలి.. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తాం అని హరీశ్ రావు హెచ్చరించారు. పరిహారం కోసం బాధితుల చెప్పులు అరిగేలా తిరుగుతున్నా.. పాలకుల మనసు కరగడం లేదు. సిట్ వేయరు.. అరెస్టులు చేయరు.. నిస్సిగ్గుగా సిగాచి యాజమాన్యాన్ని కాపాడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారికి న్యాయం చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని 'సిగాచి' పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి, నాలుగు నెలలు గడిచింది. 54 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్న నాటి దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతున్నది. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు నడి రోడ్డున పడి కన్నీరు మున్నీరవుతున్నాయి. సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మీరు, మీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ప్రమాదం జరిగిన జూన్ 30న మీరు స్వయంగా వచ్చి, మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందిస్తామని ఘనంగా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మీడియా సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ నిజానికి ఏం జరిగింది? పరిహారాన్ని పరిహాసంగా మార్చారు. నాలుగు నెలలు గడిచినా పరిహారం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. డెత్ సర్టిఫికెట్ లేక ఆ కుటుంబాలకు బీమా డబ్బులు రాక, పరిహారం అందక నరకం అనుభవిస్తున్నారు. నిబంధనల పేరు చెప్పి, ఆచూకి దొరకని వారిని మృతులుగా పరిగణించడానికి 7 ఏళ్లు వేచి చూడమనడం మానవత్వం అనిపించుకుంటుందా? అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పటికీ బాధితులకు అందలేదు. కేంద్రంతో మాట్లాడి ఆ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

# భార్యాపిల్లల హత్య కేసు

### నిందితుడికి ఉరిశిక్ష ఖరారు

### వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

వికారాబాద్,

భార్య, పిల్లల్ని దారుణంగా హత్య చేసిన కేసులో వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి ఉరిశిక్ష ఖరారు చేసింది. వికారాబాద్ జిల్లాలో 2019లో ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేశాడు. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించాడు. అయితే, ఈ కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జిల్లా కోర్టు అతడికి ఉరిశిక్ష విధించింది. ఈ మేరకు కేసును విచారించిన వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. భార్య, పిల్లలను చంపిన కేసులో నిందితుడికి కోర్టు ఉరి శిక్ష ఖరారు చేసింది. 2019లో భార్య, ఇద్దరు పిల్లలను ప్రవీణ్ అనే వ్యక్తి చంపాడు. భార్య, పిల్లల హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించాడు. ప్రవీణెళి భార్య, పిల్లలను చంపాడని రుజువు కావడంతో కోర్టు ఉరిశిక్ష విధించింది. పోలీసుల సమాచారం ప్రకారం.. ప్రవీణ్ కుమార్(32) వృత్తిరీత్యా ప్రయివేటు ఉద్యోగి. వికారాబాద్‌లో భార్యాపిల్లలతో కలిసి నివాసం ఉండేవాడు. భార్య చాందినీకి వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను ఇనుపరాడ్‌తో కొట్టి చంపాడు. ఐదేండ్ల కుమార్తె ఇన్షిల్‌ను, తొమ్మిదేళ్ల కుమారుడు అయాన్ కూడా హతమార్చాడు. అయితే చాందిని ప్రవీణ్‌కు రెండో భార్య. కాగా కుమారుడు అయాన్ చాందినికి మొదటి భర్త సంతానం. ఇన్షిల్ మాత్రం ప్రవీణ్ కూతురే. ఇక భార్య చాందిని మొబైల్‌లో సందేశాలు చూసి ప్రవీణ్ తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యాడు. తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవపడేవాడని దర్యాప్తులో బయటపడింది. ఈ క్రమంలోనే భార్యాపిల్లలను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే వారిని హత్య చేసిన అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పటికీ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించారు. నేరం తీవ్రత, ఆధారాలను పరిశీలించిన వికారాబాద్ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది

# నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి రాక

### రేపు తిరిగి పుట్టపర్తికి ముర్ము ప్రయాణం

హైదరాబాద్,

తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఆమె రాజ్ భవన్‌కు వెళ్తారు. మధ్యాహ్నం భోజనం చేసి.. రాజ్ భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత 3:50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ఆమె చేరుకుంటారు. సాయంత్రం 4.00 గంటలకు రాష్ట్రపతి నిలయం వేదికగా నిర్వహించే భారతీయ కళా మహోత్సవాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం 6:15 గంటలకు ఆమె తిరిగి రాజ్ భవన్‌కు చేరుకుంటారు. రాత్రి తెలంగాణ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ అంటే..శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి బయలుదేరి వెళ్తారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యోత్సవాల్లో రాష్ట్రపతి ముర్ము పాల్గొనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# ఆయుధ వ్యాపారీ సంజయ్ భండారీ కేసు

### కాంగ్రెస్ రాబర్ట్ వాద్రాపై ఇడి ఛార్జిషీట్

న్యూఢిల్లీ,

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. బ్రిటన్‌కు చెందిన ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ కేసుతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో ఈ అభియోగ పత్రాన్ని ప్రత్యేక కోర్టులో సమర్పించింది. రాబర్ట్ వాద్రాపై ఇది రెండో మనీలాండరింగ్ ఛార్జిషీట్. ఈ ఏడాది జులైలో షికోపుర్ భూముల వ్యవహారంలో ఈడీ ఆయనపై ఓ అభియోగ పత్రాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే. దిల్లీలోని ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ ప్రాంగణంపై 2016లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. డిజిటల్ డేటా, ఇతర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రాబర్ట్ వాద్రా పేరు వెలుగుచూసిందని, లండన్‌లోని ఓ స్థిరాస్తితో వాద్రాకు సంబంధం ఉందనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే 2017 ఫిబ్రవరిలో ఈడీ 'నగదు అక్రమ చలామణి చట్టం' కింద భండారీ తదితరులపై కేసు నమోదు చేసింది. లండన్‌లోని స్థిరాస్తికి సంబంధించి భండారీతో వాద్రా సంబంధాలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా గతంలో వాద్రాను విచారించింది. ఆయన ఈ ఆరోపణలను ఖండిస్తూ వస్తున్నారు.

# అమెరికా అభివృద్ధిలో వలసదారుల పాత్ర ఎనలేనిది

### టెక్ రంగంలో వారి పాత్ర అద్భుతం: సుందర్ పిచాయ్

న్యూఢిల్లీ,

అమెరికాలో సృజనాత్మకతకు వలసదారులు చోదకశక్తిగా ఉన్నారని ఆల్ఫబెట్ (గూగుల్ మాతృసంస్థ) సీఈఓ సుందర్ పిచాయ్ ప్రశంసించారు. టెక్ రంగంలో వలసదారుల పాత్ర అద్భుతమని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు హెచ్-1బీ వీసా విధానం రద్దుకు పట్టుబడుతున్న నేపథ్యంలో ఆల్ఫబెట్ సీఈఓ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా టెక్ రంగంలో వలసదారుల పాత్రపై ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బీబీసీ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'టెక్ రంగం అభివృద్ధి చెందిన తీరును మీరు ఓసారి గమనించండి..ఇందులో వలసదారుల పాత్ర చాలా గొప్పది' అని ఆయన అన్నారు. హెచ్-1బీ వీసాలో లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ప్రతిభావంతులను అమెరికాకు తీసుకొచ్చే విధంగా మార్పులు ఉంటాయని తాను భావిస్తున్నట్టు తెలిపారు. పైచదువుల కోసం అమెరికాకు వెళ్లిన సుందర్ పిచాయ్.. హెచ్-1బీ వీసాతోనే తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆర్థిక, సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి వలసలు అవసరమని కూడా గతంలో ఓసారి స్పష్టం చేశారు. ఇక టెక్ రంగ వ్యాపారవేత్తలకు రాజకీయ ప్రాముఖ్యత పెరుగుతుండటంపై ఎదురైన ప్రశ్నలకు కూడా సీఈఓ సుందర్ పిచాయ్ స్పందించారు. ట్రంప్ ప్రమాణస్వీకారంలో పలువురు టెక్ రంగ నిపుణులు పాల్గొనడంపై మాట్లాడారు. 'ఏఐ సాంకేతికత ఎంతో అద్భుతమైనది. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా కూడా ఏఐకి ఎంతో ప్రాధాన్యం ఉంది. సమాజానికి ఏఐతో ప్రయోజనాలు కలిగేలా ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. సాంకేతికత దుర్వినియోగమయ్యే ముప్పుపై ప్రభుత్వంతో కలిసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలోచించాలని ఆయన అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### పట్టణంలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



అక్షర కలం, మందమర్రి నవంబర్ 20:




పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జాతీయ రహదారి అధికారులు, పట్టణ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా పట్టణంలోని యాపల్, కేకే 2 ఏరియాలలోని సర్వీస్ రోడ్లలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు శాశ్వత పరిష్కారంగా గురువారం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఈ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం, గాయాలు సంభవించాయని, ప్రత్యేకించి, యాపల్ ఏరియాను రోడ్డు ప్రమాదాలకు బ్లాక్ స్పాట్ గా గుర్తించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను పరిగణలోకి తీసుకుని, పట్టణ పోలీసులు తమ వంతు కృషిగా జాతీయ రహదారి అధికారులతో సమన్వయం చేసుకుని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వంటి భద్రతా చర్యలు చేపట్టారని తెలిపారు. ఇకమీదట ఈ ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సహకారంతో సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే పోలీసుల లక్ష్యమని తెలిపారు. పోలీసుల సూచనలను పాటించి, స్పీడ్ బ్రేకర్ల వద్ద సర్వీస్ రోడ్లలో నిదానంగా ప్రయాణించి, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. ప్రమాదాల నివారణ కోసం పోలీసులు, జాతీయ రహదారి అధికారులు తీసుకుంటున్న ఈ చర్యల పట్ల యాపల్, అంగడి బజార్ ఏరియా లోని ప్రజలు, ప్రయాణికులు సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రజల భద్రత పట్ల పోలీసులు చూపుతున్న నిబద్ధత, నిరంతర కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది, జాతీయ రహదారి సిబ్బంది, యాపల్ ఏరియా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు ు పాల్గొన్నారు.

# సీఎంఆర్ సమస్యల పరిష్కారానికి చర్యలు

### భారత ఆహార సంస్థ జనరల్ మేనేజర్ నరసింహ రాజు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

2024 - 25 రబి, 2025 -26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని భారత ఆహార సంస్థ జనరల్ మేనేజర్ నరసింహ రాజు అన్నారు. గురువారం ఆయన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఛాంబర్ లో 2024 -25, 2025- 26 కష్టం మిల్లింగ్ రైస్(సి ఎం ఆర్), వానాకాలం



ధాన్యం సేకరణ పై పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు. రైస్ మిలు ్ల ల యాజమాన్యంతో మాట్లాడి అడిగి సమస్యలు తెలుసుకున్నరు. వానకాలం ధాన్యానికి సంబంధించి మిల్లర్లు వెంటనే అన్లోడ్ చేసుకోవాలని,మిల్లర్లు కొరినట్లుగా 2023-24 సి ఎం ఆర్ చెల్లింపు పొడిగింపు వస్తుందని, అలాగే నల్గొండ జిల్లాకు ఎక్కువ వేగన్స్ కేటాయింపు వస్తాయని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,నల్లగొండ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు కర్నాటి నారాయణ, రేపాల భద్రాద్రి, జూలకంటి ఇంద్ర రెడ్డి, వీరమల్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో జిల్లాకు అవార్డు రావడం అభినందనీయం

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి

### టిఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఘన సన్మానం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:





కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి జల్ సంచయ్ జన్ భగీదారి 6వ జల పురస్కారాలలో భాగంగా జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించి అవార్డు రావడం అభినందనీయమని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, పూల మొక్కను, జ్ఞాపికను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాకు ఈ అవార్డు రావడానికి కృషిచేసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, ప్రాజెక్టు డైరెక్టర్ కిషన్ ను సైతం ఆయన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని అధికారుల, ఉద్యోగుల సహకారంతో జాతీయ స్థాయిలో జిల్లాకు గుర్తింపు అవార్డు లభించిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలంటే ఉద్యోగుల సహాయ సహకారాలు ఉండాలన్నారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లాకు జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావడానికి టీఎన్జీవో ఉద్యోగుల సహాయ సహకారాలు ఎల్లవేళలా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, తిరుపతి, రామ్ కుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, సభ్యులు గంగారం, ప్రశాంత్, విజయ, యూసుఫ్, కరుణాకర్, రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

# మైనర్ లకు అక్రమంగా అబార్షన్ చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

చిట్యాల , అక్షర కలర్ ( నవంబర్ 19 )

మైనర్ బాలికను గర్భవతి చేసిన మైనర్ బాలునిపై మరియు ఆ గర్భాన్ని అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నించిన రిటైర్డ్ హెల్త్ సూపర్వైజర్ పై కేసు నమోదు చేసినట్లు నార్కట్పల్లి సీఐ కె నాగరాజు తెలిపారు. నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక స్టేషన్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంలకు చెందిన మైనర్ బాలుడు (17) ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైన చిట్యాల మండల%శీ% ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ప్రేమ పేరుతో శారీరకంగా పలుమార్లు లోపరుచుకున్నాడు. దాంతో అమ్మాయి ఇటీవల అనారోగ్యానికి గురవడంతో ఆమె తల్లిదండ్రులు చిట్యాల పట్టణ కేంద్రంలోని సాయి తేజ మెటర్నరీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి నిర్వాహకురాలు రిటైర్డ్ మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ సాంబరాజు అండాలు బాలికను పరీక్షించి వైద్య పరీక్షల నిమిత్తం నల్గొండ స్కానింగ్ సెంటర్ కు పంపించింది. దాంతో అక్కడ స్కానింగ్ రిపోర్టులు తీసుకొని తిరిగి మరుసటి రోజు అండాలు వద్దకు రాగా ఆమె రిపోర్టు చూసి బాలిక నాలుగు నెలల గర్భవతి అయినట్లు నిర్ధారించింది. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో అవాక్కాయిన తల్లిదండ్రులు ఏం చేయాలో తోయక ఆలోచిస్తున్న క్రమంలో గర్భాన్ని తీసివేస్తానని



అందుకుగాను 25000 ఫీజ్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుందని అండాలు చెప్పింది. దాంతో బాలిక తల్లిదండ్రులు దానికి అంగీకరించి అబార్షన్ చేయమని తెలపడంతో తేదీ 17. 11.2025 సాయంత్రం అమ్మాయికి అబార్షన్ చేసేందుకు నిర్ణయించి దానికి సంబంధించిన టాబ్లెట్ ను బాలిక కు ఇచ్చింది. అంతే కాకుండా చిట్యాల కు చెందిన మరో మహిళ ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని మళ్ళీ తాను గర్భవతి అయ్యానని కడుపులో ఉంది ఆడపిల్ల అని తెలియడంతో ఆమె కూడా 25 వేల రూపాయల ఫీజుతో అబార్షన్ చేయించుకోవడానికి అక్కడికి వచ్చింది. ఈ క్రమంలో విషయం పోలీసులకు తెలియడంతో వెంటనే స్పందించిన పోలీసులు ఆసుపత్రి పై దాడులు నిర్వహించి అక్కడ ఉన్న మైనర్ బాలికను, గర్భవతి అయిన మహిళను, ఆసుపత్రి నిర్వాహకురాలను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. అనంతరం బాలికను గర్భవతి అయిన మహిళను నల్గొండలోని సఖి సెంటర్ కు తరలించారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టిన పోలీసులు మైనర్ బాలున్ని మరియు ఆసుపత్రి నిర్వాకురాలని మెడికల్ యాక్ట్ ప్రకారం సదరు వ్యక్తులు స్కానింగ్ తీయించుకున్న సెంటర్ పై కూడా సమగ్ర విచారణ జరిపి నేరం నిరూపణ అయితే సెంటర్ నిర్వాహకులపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకొనున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ డి.ఎస్.పి కె శివరాంరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కేసు చేదనలో విశేష కృషిచేసిన నార్కెట్పల్లి సిఐ నాగరాజు, ఎస్సై మామిడి రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ వెంకన్న, వినయ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించాడు.

### చీరలే కాదు రూ.2500 హామీ అమలు చేయాలి



కారేపల్లి : మహిళలకు బతుకమ్మ చీరలే కాదు మహిళలకు ఇచ్చిన రూ.2500 హామీని అమలు చేయాలని ఐద్వా వైర డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం సురపాక ధనమ్మ అధ్యక్షతన కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ను ప్రభుత్వం మరిచిందన్నారు. మహిళలను లక్షాధికారులు చేసే మహాలక్ష్మి పథకం అమలుకు నోచుకోలేదని, అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణం పల్లెవాసులకు అందటం లేదన్నారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో ప్రయాణం కష్టతరంగా మారిందన్నారు. కారేపల్లి మండలంలో ఖమ్మం%-%గాదెపాడు, ఖమ్మం %-% చీమలపాడు బస్‌లను రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉచిత ప్రయాణం నుండి తప్పించుకోవటానికే ఆర్టీసీ బస్‌ల రద్దు చేపట్టారన్నారు. బస్‌లతో రద్దుతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దు చేసిన ఆర్టీసీ బస్‌లను పునరుద్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతమ్మ, కరపటి రాంబాయమ్మ,ఐద్వా నాయకురాలు మేకల స్వరూప, పోతర్ల సునీత, చల్ల మల్లమ్మ, అజ్మీర జ్యోతి, వజ్జ లక్ష్మి, కేశగాని నీలిమ, హైమావతి, లలితమ్మ, అరుణ, నిర్మల తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపి వేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి వారికి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు, డ్రైవర్లు, ప్రజలను రోడ్డు భద్రత నియమాలపై చైతన్య పరచాలని తెలిపారు. తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ దిశగా జాగ్రత్త సూచికలు, బోర్డులు, వేగనిరోధకాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కల్వర్టుల వద్ద షోల్డర్స్, రేడియంతో సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను గోశాలలకు తరలించేందుకు మున్సిపల్ అధికారులు పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, ప్రస్తుతం చలికాలం అయినందున పొగ మంచు దృష్ట్యా వాహనదారులు నిర్ణీత వేగంలో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రత కమిటీ ఆధ్వర్యంలో అరైవ్ – అలైవ్ నినాదంతో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే

### నేను ఇదే గ్రంథాలయంలో 3 సంవత్సరాలు పుస్తక పఠనం చేశా

### విద్యార్థులు పుస్తక పఠనం చేస్తే శాంతి, సహనం, చిత్తశుద్ధి అలవడుతుంది

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ముగింపులో భాగంగా, గురువారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు లక్ష్యంగా పెట్టుకొని చదువుకుంటే జీవితంలో ఏది చదివిన వృధా కాదని, ఉన్నత స్థానంలో ఉంచుతుందని,చదువు అలవాటుగా చేసుకుంటే ఆలోచన శక్తి, సృజనాత్మక పెరుగుతుందని, విద్యార్థులు కొంత సమయాన్ని పుస్తక పఠనం చేయడం వల్ల శాంతి, సహనం, చిత్తశుద్ధి అలవడుతుందన్నారు.140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఇండస్ట్రీకి కావాల్సిన వస్తువులను ఇతర దేశాల నుంచి



దిగుమతి చేసుకుంటున్నామని, మన దేశ పౌరులు బాగా చదువుకొని మన ఇండస్ట్రీలకు సంబంధించిన వస్తువులను మనమే తయారు చేసుకునే విధంగా తయారవ్వాలి అన్నారు. గ్రంథాలయంలో పుస్తక పఠనం వలన జ్ఞానం పెరుగుతుందని, తాను ఇదే గ్రంథాలయంలో మూడు సంవత్సరాలు పుస్తక పఠనం చేశానని తెలిపారు. రాతియుగం, చుక్కలు, చంద్రుడు, కథల పుస్తకాలు, నవలలు చదివానని, విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తకాలు చదివి ప్రయోజకులు కావాలని తెలిపారు. అనంతరం ఆయన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, కార్యదర్శి బాలమ్మ, డిఎస్పి స్పెషల్ బ్రాంచ్ టి. మల్లారెడ్డి, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ యూసుఫ్ ఖాన్, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచానికి రోల్ మోడల్ గా భారత

# ఆహార భద్రత పథకం

### భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలు ఆశ్చర్యపోతున్నాయి

### ఏ ఒక్కరు ఆకలితో చనిపోకూడదన్న ఉద్దేశంతోనే ఉచిత బియ్యం పంపిణి

### దేశంలో 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యం

### 2030 వరకు ఇది కొనసాగించాలని ప్రధాని నిర్ణయం

### కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి

### నూతన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయం ప్రారంభం

### ప్రభుత్వం భూమి ఇస్తే మరో ఎఫ్సిఐ గోదాము ఏర్పాటుకు సిద్ధమని ప్రకటన

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**





ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ కోవిడ్ మహా విపత్తులో ఏ ఒక్కరూ ఆకలితో చనిపోకూడదన్న ఉద్దేశంతో ఆహార భద్రత కింద పేదలందరికి 5 కిలోల చొప్పున 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని, ఇది 2030 వరకు ఇది కొనసాగించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పేదలకు ప్రతినెల 5 కిలోల బియ్యం ఇవ్వటం లేదని అన్నారు. ఆస్ట్రేలియా, జర్మనీ యూరోపియన్ దేశాలలో సైతం ఇలాంటి పద్ధతి లేదని, భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలు ఆశ్చర్యపోతున్నాయని, ప్రపంచంలోనే భారత ఆహార భద్రత పథకం మోడల్ గా తీసుకురావడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు సైతం ఇటీవల నివేదికలో భారత దేశంలో అత్యంత ఎక్కువ మందికి ఆహార భద్రత కింద ఉచిత ఆహారం పంపిణీ చేస్తున్న విషయాన్ని పేర్కొన్నట్లు వెల్లడించారు. ధాన్యం సేకరణ పై కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యాప్తంగా రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ప్రస్తుతం 915 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం దేశంలో ఉందని, తెలంగాణతో కలిపి 2023– 24 సంవత్సరంలో 2.25 లక్షల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. ప్రతినెల తెలంగాణకు 1.11 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేటాయిస్తున్నామని, 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3370 మెట్రిక్ టన్నుల గోధుమలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆహార భద్రత వ్యవస్థను పటిష్టం చేసేందుకు రేషన్ కార్డులన్నిటిని డిజిటలైట్ చేయడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లా ధాన్యం ఉత్పత్తి, ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, ప్రస్తుతం నూతనంగా ప్రారంభించిన ఎఫ్ సి ఐ డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గోదాంలో 62 వేల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందని, ప్రభుత్వం భూమి ఇస్తే మరో ఎఫ్సిఐ గోదామును నల్గొండ జిల్లాలో ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 2014 –15 నుండి తెలంగాణలో ధాన్యం సేకరణను 600 శాతం పెంచినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ ద్రవ్యవల్బణంతో బాధపడుతున్నాయని, ఇండియాలో కేవలం 25 శాతం మాత్రమే ఉందని, పియం సూర్య ఘర్ ముక్త్ బిజిలి పథకం కింద 20175 ఇండ్లకు 20 వేల కోట్లరాయితీ తో పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు వరి వైపే కాకుండా ఆయిల్ సీడ్స్, వాణిజ్య పంటలు పండించాలని కోరారు. కోవిడ్ సమయంలో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన సబ్సిడీ 343 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. అలాగే సిఎంఆర్ డెలివరీకి సంబంధించి 10 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 1400 కోట్ల రూపాయల మంజూరుకు సరైన రికార్డులు సమర్పిస్తే పరిశీలించి వాటిని కూడా మంజూరు చేస్తామని తెలిపారు.

పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ........

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి 2024 – 25 సంవత్సరానికి సంబంధించి బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని పెంచాలని, పదేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 1400 కోట్ల రూపాయలను సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి సబ్సిడీ 343 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, 2024– 25 ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ కాలపరిమితిని 60 రోజులు పెంచాలని, 24 –25 సంబంధించి యసంగి 120 రోజులకు పెంచాలని, తెలంగాణకు అదనపు రేక్ ల సౌకర్యాన్ని కల్పించాలని, దీనివల్ల రైసు మూమెంట్ కు సులభం అవుతుందని, 2025– 26 కు సంబంధించి ధాన్యం సేకరణ టార్గెట్ ను 80 లక్షల మెట్రిక్ టన్నుల నుండి పెంచాలని, ప్రస్తుత ఎఫ్సిఐ గోదాంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం వరకు పెంచాలని కోరారు. దేశంలో తెలంగాణ ఖరీఫ్ లో 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, 80 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్నదని, ఇదివరకే 29 వేల కోట్ల రూపాయలను ధాన్యం కొనుగోలుపై ఖర్చు చేయడం జరిగిందని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలో 8800 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఆహార భద్రత కింద ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్నబియాన్ని ఇస్తున్నామని తెలిపారు. మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి పంటకు ప్రసిద్ధి చెందిందని, అందువల్ల జిల్లాలో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన బత్తాయి కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, ధాన్యానికి సంబంధించి ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, భారత ఆహార సంస్థ ఈడి వనిత శర్మ మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, భారత ఆహార సంస్థ జిల్లా మేనేజర్ రాజు, ఎఫ్సిఐ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యమాల గడ్డ ధాన్యపు రాశులకు అడ్డా నల్లగొండ

### ఎక్కువ వరి ధాన్యం నల్లగొండలో పండుతుంది

### నల్లగొండ బత్తాయి ఎంతో ప్రసిద్ధి చెందింది

### రైతుల కోసం అత్యాధునిక ధాన్యం గోదాము, బత్తాయి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి


### కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..కేంద్ర ఆహార,వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఎఫ్.సి.ఐ డివిజనల్ ఆఫీస్, బఫర్ స్టోరేజ్ కాంప్లెక్స్ ను నల్లగొండ లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ పర్యటన సందర్భంగా జిల్లాను వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రంగా మార్చేందుకు గల ప్రాధాన్యతను మంత్రి



వివరించారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ, వాతావరణం, భూమి అనుకూలంగా ఉండటంతో ప్రధానంగా వరి పంటను అత్యధికంగా పండిస్తోంది. గతేడాది యాసంగిలో దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది, రికార్డు స్థాయిలో 148 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండింది. ఎఫ్సిఐ కి ధాన్యం సరఫరా చేయడంలో నల్గొండ జిల్లా ముఖ్యపాత్ర పోషిస్తోంది ఈ యాసంగి సీజన్‌లో తుఫాను వల్ల పంట దెబ్బతిన్నా, జిల్లా ఏకంగా 8.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించింది. నిరంతరం అకాల వర్షాలు,ఆధునిక గోదాములు లేకపోవడం వలన, ధాన్యం నాణ్యత తగ్గి, సకాలంలో ఎఫ్సిఐకి పంపడం కష్టంగా మారింది.




వాతావరణ సమస్యల నుండి రైతులను కాపాడటానికి, నల్గొండ జిల్లాకు ఒక ప్రత్యేకమైన, అత్యాధునిక గోదాం కేంద్రాన్ని మంజూరు చేయాలి. జిల్లాకు 1 లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు అవసరం. శాస్త్రీయ పద్ధతిలో ఎక్కువ ధాన్యాన్ని నిల్వ చేసే పెద్ద స్టీల్ సైలోస్, గ్రెయిన్ డ్రైయర్స్, ఆటోమేటిక్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలి. గోదాముల నిర్మాణానికి జిల్లా కేంద్రానికి 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిప్పర్తి మండలంలో కావాల్సినంత స్థలం అందుబాటులో ఉంది. నల్గొండలో బాయిల్డ్ రైస్ ఎక్కువగా తయారు చేస్తారు. అందువల్ల ఇక్కడి మిల్లర్లకు రా రైస్ లేదా పార్ బాయిల్డ్ రైస్ ఏదైనా ఎఫ్సిఐకి ఇచ్చే అవకాశం కల్పించాలి. అని మంత్రి పేర్కొన్నారు.

### నల్గొండ బత్తాయి కి జాతీయ గుర్తింపు....

నల్గొండ జిల్లాలో బత్తాయి పంట కూడా అత్యధికంగా పండుతున్నదని, సుమారు 4.50 లక్షల టన్నుల తీపి బత్తాయి (స్వీట్ ఆరెంజెస్) పంట దిగుబడి వస్తుందని, బత్తాయి రైతులకు మద్దతుగా వారు ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రి కోమటి రెడ్డి కేంద్రం మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నల్గొండ బత్తాయి రకాన్ని తక్షణమే భారత ప్రభుత్వ "ఒక జిల్లా ఒక ఉత్పత్తి పథకంలో చేర్చాలి. దీనివల్ల అధికారిక బ్రాండింగ్, మార్కెటింగ్, మార్కెట్ అనుసంధానం,మంచి రేటు లాంటి అవకాశాలు లభిస్తాయి. బత్తాయి నిల్వ సమస్యలను అధిగమించడానికి, అత్యవసరంగా 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్‌ను నల్గొండకు మంజూరు చేయాలని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ముఖ్యమైన గోదాములు, కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరగా మంజూరు చేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని, మంత్రిని కోరారు. ఈ కొత్త సౌకర్యాలు వస్తే, రైతులు సంతోషంగా ఉంటారని, ఆహార ధాన్యాలు పాడవకుండా ఉంటాయని, దేశానికి ధాన్యం సరఫరా నిరంతరం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, భారత ఆహార సంస్థ ఈడి వనిత శర్మ, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, భారత ఆహార సంస్థ జిల్లా మేనేజర్ రాజు, ఎఫ్సిఐ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు






సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ఈఈఈపిసి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది, ఎన్నికల సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏషియాలో నెంబర్ వన్ బస్ స్టాండ్ లో ఆటోస్టాండ్ కు ఇబ్బందులా?

**ఎంజిబిఎస్ లో ఆటో స్టాండ్ ను తొలగించాలనే ప్రయత్నం సరైంది కాదు....**

**చంద్రగిరి సత్యనారాయణ టీజేఎస్ రాష్ట్ర ఆటో ట్రేడ్ యునియన్ అధ్యక్షులు:**

**హైదరాబాద్: నవంబర్ 20,( అక్షర కలం న్యూస్):**



ఏషియాలోనే నెంబర్ గా పేరుగాంచిన హైదరాబాద్ లోని (ఎంజిబిఎస్) మహాత్మా గాంధీ బస్ స్టేషన్ లో కోన సాగుతున్న ఆటో స్టాండ్ ని ఆర్టీసి యజమాన్యం తొలగించాలని తీసుకున్న నిర్ణయాలు కరేక్ట్ కావని, తెలంగాణ జన సమితి పార్టీ ఆటో ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ పేర్కొన్నారు. గత 45 సంవత్సరాలుగా ఆ బస్ స్టాండ్ లో ఆటో డ్రైవర్లు రవాణా సేవలు అందిస్తు వస్తున్నారు. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులను వారి వారి గమ్యాలకు చేరడానికి బస్ స్టాండ్ లకు చేరవేస్తుంటారు. అలాంటి వారి కోసం ఏర్పాటుచేసిన ఆటో కార్మికుల స్టాండ్ ను ఆకస్మికంగా తొలగించాలనే ఆలోచన సరి కాదన్నారు. ప్రస్తుతం ఉన్న ఆటో స్టాండ్ ను తొలగించి ఆ ప్రాంతంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయాలు తీసుకుంటే ఆటో డ్రైవర్లకు నిలవ నీడ లేకుండా అవుతుందని చంద్రగిరి సత్యనారాయణ మీడియా ద్వారా తెలిపారు. ఇప్పటికే ఆర్టీసి బస్సును మహిళలలకు ఉచితం చేయడం వల్ల ఏంతో మంది ఆటో డ్రైవర్లకు ఉపాధి జరగక ఆత్మహత్యలు చేసుకున్న దాఖలాలు ఉన్నాయి. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం తప్పు కాదు, అందుకు ప్రత్యామ్నాయంగా సంవత్సరానికి 12 వేలు ప్రతి డ్రైవర్ కు ఇచ్చి ఆదుకుంటామని చేప్పి 2 సంవత్సరాలు గడిచాయి. ఇప్పటికి ప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన లేదు. పక్క రాష్ట్రాల్లో ఆటో డ్రైవర్ల కు ఇచ్చిన వాగ్దానాలు అక్కడి ప్రభుత్వాలు నెరవేరుస్తున్నాయి.అని గుర్తు చేశారు. ఏలాంటి సహాకారాలు అందించకున్నా భరిస్తున్న ఆటో డ్రైవర్ల స్టాండ్ ను తొలగించకుండా యదాస్థానంలోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. సులభ్ కాంప్లెక్స్ ను ఆటో స్టాండ్ వద్ద నిర్మించాలనే ఆలోచనను ఆర్టీసి యజమాన్యం విరమించుకోవాలని, పునరాలోచన చేయాలని సూచించారు.

# జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు రావడంలో జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:**

కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎపిఓలు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.



# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**సూర్యాపేట అక్షర కలం**






రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం ఆమె హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 జనగణన జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని డి ఎల్ పి ఓ లు,ఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎంపిఓ లతో వీడియోకాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, ఎంపీడీవోలు తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లి గ్రామపంచాయతీ, వార్డ్ వారీగా ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా తనిఖీచేయాలని, పోలింగ్ కేంద్రంగా గుర్తించిన గదులు పోలింగ్ కు అనుకూలంగా ఉన్నది లేనిది నిర్ధారించాలని, అంతేకాక శాంతిభద్రతలు, రద్దీ నిర్వహణ దృష్టిలో ఉంచుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు అతి ముఖ్యమైన అంశమని, ఇందుకు సంబంధించి ఎస్ సి, ఎస్టీల రిజర్వేషన్లను 2011 జనాభా ఆధారంగా తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ కు సంబంధించి సోషియో ఎకనామిక్ సర్వే - 2024 ఆధారంగా చేపట్టాలని అన్నారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని పరిష్కరించాలని, తప్పనిసరిగా ప్రతి ఫామ్ ను పరిశీలించి పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితులలో ఫామ్స్ పెండింగ్ లో ఉండకూడదని అన్నారు.ఈ వీడియో కాన్ఫిరెన్స్లో ఎస్పికే నరసింహ, అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, జిల్లా పరిషత్ డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శిరీష, డి ఎల్ పి ఓ లు నారాయణ రెడ్డి, పార్థసారధి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:**






జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి అనిత, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా సహకార అధికారి తో కలిసి డివిజనల్ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన విస్తరణ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుతో కలిగే లబ్ధిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 438 ఎకరాలలో సాగు జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి మిగతా లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో ఆదాయం అధికంగా ఉంటుందని, ఈ విషయంపై రైతులకు వివరించి పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసేలా అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర సదుపాయాలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తరువాత వారికి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక చర్యలను చేపడుతుందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుండి పంట ఉత్పత్తులను సకాలంలో కొనుగోలు చేసి చెల్లింపులు చేసేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చినందుకు గాను జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లాహిరి.. లాహిరి... లాహిరిలో....

**22 నుండి సాగర్ టు శ్రీశైలం లాంఛీ ప్రయాణం ప్రారంభం...**

**అక్షర కలం నాగార్జునసాగర్ ః**

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం ఈనెల 22 నుండి ప్రారంభం కానుంది. కృష్ణానది ఒడిలో నల్లమల్ల కొండల పచ్చని ప్రకృతి మధ్యన సాగే సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం కోసం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈనెల 22 శనివారం నుండి సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పర్యాటక వృద్ధి సంస్థ ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జునసాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు వన్ వే పెద్దలకు 2000 రూపాయలు, పిల్లలకు 1600 రూపాయలు( 5 నుండి 10 సంవత్సరంలు), సాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3250 రూపాయలు,పిల్లలకు 2600 రూపాయలు గా టికెట్లను కేటాయించారు. లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యము లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 22 నుండి ప్రతి శనివారము టికెట్ల బుకింగ్ ఆధారంగా సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సోమవారం నుండి శుక్రవారం వరకు 100 టికెట్లను బుక్ చేసుకుంటే ప్రత్యేకంగా సాగర్ నుండి శ్రీశైలానికి లాంచీ ప్రయాణాన్ని ఏర్పాటు చేయనున్నట్లుగా వారు తెలిపారు. ఆన్లైన్ టికెట్ల కోసం డబ్ల్యూ డబ్ల్యు డబ్ల్యు టి జి టి డి సి.ఇన్ వెబ్ సైట్లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ :9848540371, 9848125720, మరియు నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ :7997951023 ఫోను నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



# ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి...

**- ధన్వాడ మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు నర్సింలు....**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,20)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ నుండి మంత్రోనిపల్లి బస్సు సౌకర్యం కల్పించాలని ధన్వాడ మండల టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎం. నర్సింలు కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మరికల్ నుండి బస్సు రావడం లేదు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పించడం లేదన్నారు. గ్రామానికి సకాలంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో అటు గ్రామస్తులకు ఇటు విద్యార్థులకు ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. స్కూల్ పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు ప్రస్తుతం నడిచి పోవడానికి పాఠశాలకు వెళ్లేసరికి క్లాసులు జరుగుతున్నాయి. గతంలో బస్సు వచ్చేటప్పుడు చక్కగా పాఠశాలకు విద్యార్థులు పోయేవారు ఇప్పుడు ప్రస్తుతం సక్రమంగా పోవడం లేదన్నారు. ప్రభుత్వం మారితే బస్సులు రావా ఇది ఎంతవరకు న్యాయమండి బస్సు డిపో మేనేజర్ గారికి అప్పుడు ఎందుకు వచ్చింది ఇప్పుడు ఎందుకు రావట్లేదు అని చెప్తున్నారు.వస్తాది వస్తాది అని చెప్తున్నారు. పిల్లల చదువుతూనే చెలగాటం ఆడొద్దు అండి దయచేసి బస్సును వెంబడినే పంపించండి పంపియకపోతే గ్రామస్తుల విద్యార్థుల ఆధ్వర్యంలో ధర్నాకు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎం. నర్సింలు హెచ్చరించారు.



## యాస్పిరేషన్ బ్లాక్ ప్రగతి పై సమీక్షించిన నీతి అయోగ్ సీఈఓ




(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్,20)

నారాయణపేట జిల్లాలోని యాస్పిరేషన్ బ్లాక్ పరిధిలోని నర్వ మండలంలో సూచించబడిన వివిధ విభాగాల ప్రగతి పై గురువారం నీతి అయోగ్ సీ ఈ ఓ సుబ్రహ్మణ్యం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. నీతి అయోగ్ సీఈఓ అధ్యక్షతన జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, నీతి అయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ హాజరు కాగా, నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 47వ కార్యదర్శుల సాధికార కమిటీ సమావేశం నర్వ బ్లాక్ ఇన్నోవేషన్ క్యాటగిరి ప్రాజెక్ట్ ప్రతిపాదనల గురించి వీసీ లో చర్చించారు. వీసీ ద్వారా జరిగిన ఈ సమావేశంలో నర్వ బ్లాక్ లో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, ఉద్యానవన మరియు పశువైద్య విభాగాలలో 12 ప్రతిపాదనలను సమర్పించగా, విద్యా రంగం నుంచి 2 ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అందులో 1 స్పార్క్%-% స్కూల్ ప్రోగ్రామ్ ఫర్ ఏ ఐ రెడినెస్ %d% నాలెడ్జ్ (ప్రాథమిక పాఠశాలల్లో ఏ ఎక్స్ ఎల్ డిజిటల్ ల్యాబ్‌ల స్థాపన), 2. పునరుత్పాదక మరియు పర్యావరణ అనుకూల ఆహారం కోసం సోలార్ (నర్వ కేజీబీవీ లో సౌరశక్తితో పనిచేసే వంటగది) కోసం మొత్తం రూ. 1.2 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రాజెక్ట్ పూర్తి వివరాలను వెల్లడించారు. వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, యాస్పిరేషన్ బ్లాక్ సమన్వయ కర్త బాలాజీ పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్,20)

ధన్వాడ: ధన్వాడ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్లో గురువారం షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా







ఉండాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, కవిత లు మాట్లాడుతూ... అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన లేదా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన, వేధించి సతాయించిన వెంటనే షి టీం నెంబర్ 8712670398 కాల్ చేయాలని మీ పేరు డీటెయిల్స్ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా షీ టీం కి ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్ మోసాలకు గురై బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన యెడల వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని మరియు ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలి....

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

మెదక్, నవంబర్ 20(అక్షర కలం):-

పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని రాహుల్ రాజ్ గూగుల్ మీట్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 492 గ్రామ పంచాయతీలకు, 4,220 వార్డులకు ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని మీ సందర్భంగా అధికారులు ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గూగుల్ మీట్లో జెడ్పిసిఈఓ ఎల్లయ్య, పంచాయతీ అధికారి యాదయ్య, తాహసిల్దారు ఎంపీడీవోలు ,ఎంపిఓలు, అధికారులు పాల్గొన్నారు.



# పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి






- వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలి.
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 20.)

నారాయణ పేట జిల్లాలో ఈ సారి పదో తరగతి ఫలితాలను శత శాతం సాధించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి పరీక్షల గురించి, పాఠశాలల్లో పూర్తయిన సమ్మేటివ్ అసెస్మెంట్ -1 (ఎస్ ఏ ఐ) పరీక్షా ఫలితాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ ఏ - 1 పరీక్షల్లో వివిధ సబ్జెక్టులలో ఎక్కువ శాతం ఉత్తీర్ణత, తక్కువ శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల పై చర్చించారు. తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కారణాలు అడిగి వివరణ కోరారు. చాలా మంది హెచ్ ఎం లు ఉపాధ్యాయుల కొరత ప్రధాన కారణంగా జవాబిచ్చారు. అయితే ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో వీలున్న పరిస్థితులను బట్టి స్థానికంగా వేరే వారిని నియమించాలని డి ఈ ఓ కు కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థుల ఉపస్థితి పైన సమీక్షించారు. ఎక్కువ సంఖ్యలో అనుపస్థితిలో ఉన్న విద్యార్థుల గురించి వెంటనే వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల ఉపస్థితి మెరుగు పడటానికి చర్యలు తీసుకోవాలని హెచ్ ఎం లను ఆమె ఆదేశించారు. అదేవిధంగా వివిధ సబ్జెక్టులలో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ కావడం పై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో హెచ్ ఎం లు సమీక్షలు జరిపి కారణాలు విశ్లేషించి ఫలితాలు మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అపార్ ఐడీల జనరేషన్ చాలా తక్కువ స్థాయిలో ఉందని, వెంటనే అందరూ ఎంఈఓ లు వంద. శాతం అపార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పదో తరగతిలో డీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను సీ గ్రేడ్ కు, సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను బి గ్రేడ్ కు, అలాగే బి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ఏ గ్రేడ్ కు వచ్చేలా వారి నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. మొత్తానికి ఈ సారి పదో తరగతి పరీక్షా ఫలితాలలో నారాయణ పేట జిల్లా వంద శాతం సాధించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డీ ఈ ఓ గోవింద రాజులు, డీ ఈ ఓ కార్యాలయ అధికారులు విజయ్ సాగర్, రాజేందర్, అన్ని మండలాల ఎంఈఓ లు, జీ హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి....

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని....



మెదక్, నవంబర్ 20(అక్షరకలం):-



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలు, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది, ఎన్నికల సామాగ్రి సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు ఎస్పీ మహేందర్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణకు పాల్పడితే కఠిన చర్యలు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 20:

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం తాళ్లపల్లి సమీపంలో గల గోదావరి నది తీరం వద్ద సాండ్ రీచ్ ను నస్పూర్ మండల తహశీల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వినియోగదారుల సౌకర్యార్థం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు రవాణా చేస్తుందని తెలిపారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ అభివృద్ధి పనులకు రీచ్ ల ద్వారా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక రీచ్ కు రాకపోకల కొరకు అవసరమైన తాత్కాలిక దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల సమీపంలోని ఇసుక రీచ్ ప్రాంతాన్ని హాజీపూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని గుడిపేట, నంనూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు సమకూర్చడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవగాహన సదస్సు..

## ఐ టి డి ఎ, పి ఓ. బి రాహుల్






అక్షర కలం/ భద్రాచలం

భారత్ రూరల్ లైవ్లీహుడ్స్ ఫౌండేషన్ (బి ఆర్ ఎల్ ఎఫ్) సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదు చేయబడిన మరియు భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఆర్ డి) భాగస్వామ్యంతో పనిచేస్తున్న పౌర సమాజ సంస్థ – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ (సి పి ఎఫ్) సహకారంతో గిరిజన గ్రామాలలో గిరిజన రైతుల జీవనోపాధి మెరుగుదలను పెంపొందించుకునేల ఈ సంస్థ పనిచేస్తుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారుచిన్న మరియు సన్నకారు రైతులలో స్థిరమైన ఆదాయ అభివృద్ధిని ప్రోత్సహించే ప్రయత్నాలలో భాగంగా గిరిజన రైతులను తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం కు ఇరవై మంది రైతులకు అవగాహన కోసం పంపడానికి జెండా ఊపి బస్సును ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన రైతులకు వారికి ఉన్న కొద్దిపాటి భూములలో చేపల పెంపకం మరియు ఇతర వ్యవసాయానికి సంబంధించిన ఆదాయ మార్గాలు తెలుసుకోవడానికి (బి ఆర్ ఎల్ ఎఫ్) చర్ల మరియు దుమ్ముగూడెం బ్లాక్‌ల నుండి తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం వరకు రైతుల కోసం ఒక ఎక్స్‌పోజర్ యాత్ర ద్వారా ఆ విశ్వవిద్యాలయానికి వారిని పంపించి అక్కడ వారికి వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు అందించడం జరుగుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్స్ (ఐ ఎఫ్ ఎస్), అగ్రోఫారెస్ట్రీ మోడల్స్ మరియు వ్యవసాయ ఉత్పాదకత, స్థితిస్థాపకత మరియు దీర్ఘకాలిక ఆదాయ ఉత్పత్తిని మెరుగుపరచడానికి వారి స్వంత భూములలో ఈ పద్ధతులను అమలు చేయడానికి ఆచరణీయ అవకాశాలపై రైతుల ఆచరణాత్మక అవగాహనను బలోపేతం చేయడం ఈ సందర్శన లక్ష్యమని, మొత్తం ఇరవైమంది రైతులు ఎక్స్‌పోజర్ విజిట్‌లో పాల్గొంటున్నారని ఆయన అన్నారు. రైతులు బయలుదేరే ముందు ఆయన రైతులతో సంభాషించారు. వారు రైతుల అంచనాలను విన్నారు, ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న కార్యకలాపాలను అర్థం చేసుకున్నందున ఎక్స్‌పోజర్ సమయంలో వైవిధ్యభరితమైన మరియు వాతావరణ–స్థితిస్థాపక వ్యవసాయ నమూనాలను అన్వేషించి తిరిగి రైతులు వారి గ్రామాలకు వచ్చిన తర్వాత వారి అభ్యాసాలను అర్థం చేసుకొవడానికి ఈ ప్రాంతంలో జీవనోపాధి జోక్యాలను మరింత బలోపేతం చేయడానికి బి ఆర్ ఎల్ ఎఫ్ సమస్త సభ్యులు సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ఈ సంస్థ సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ తో కమ్యూనిటీలు మరియు ప్రభుత్వ సంస్థలతో దగ్గరగా పనిచేయడం ద్వారా సామర్థ్య నిర్మాణం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు మరియు సహజీవనరుల నిర్వహణ ద్వారా గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరిచే విధంగా ఈ సంస్థ కట్టుబడి ఉందని అన్నారు.ఈ సంస్థ సభ్యుల యొక్క సలహాలు సూచనలు గిరిజన రైతులు ప్రత్యేక శ్రద్ధతో విని అవగాహన పెంచుకొని వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బి ఆర్ ఎల్ ఎఫ్ సంస్థ ఆర్గనైజర్ నీరజ్, బి ఆర్ ఎల్ ఎఫ్ టీం లీడర్ రాజ్ కృపాల్, మరియు సంస్థ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో దారుణంగా భార్యని చంపిన భర్త..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం జిల్లా కేంద్రంలోని గట్టయ్య సెంటర్లో దారుణ సంఘటన చోటు చేసుకుందివ గోగుల సాయి వాణి( 36) అనే మహిళపై ఆమె భర్త భాస్కర్ కత్తితో దాడి చేసి హత్య చేశాడు. ఆ సమయంలో అడ్డుకోబోయిన ఆమె కుమార్తె హర్షవర్తిని (14) పై కూడా దాడి చేయడంతో ఆమెకు కూడా గాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన వారు ఖమ్మం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిందితుడు భాస్కర్ క్లీనర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ విషయాల వల్ల చిన్న చిన్న గొడవలతో మొదలైన వారి వివాదం ఇటీవల వేరుగా ఉంటున్నారు సాయి వాణి తన భర్త భాస్కర్ తో గొడవపడి ఆమె కుమారుడు, కుమార్తెతో కలిసి ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్లో అద్దె ఇంట్లో ఉంటుంది. ఆమెను తన భర్త ఎప్పుడు అనుమానిస్తూ హింసాత్మకంగా వేధిస్తుండేవాడు. దాంతో ఆమె కృంగిపోయి పిల్లలను తీసుకొని వేరుగా ఉంటుంది.గురువారం తెల్లవారు జామున భాస్కర్ నేరడ గ్రామంలో నుంచి ఖమ్మం వచ్చి ఇంటి ముందు కాపు కాసి భార్యపై దాడి చేసి హత్య చేశాడు. ఆ సమయంలో కూతురు అడ్డుకోపోగా ఆమెపై కూడా కత్తితో దాడి చేయగా గాయాలయ్యాయి. కూతురు హర్షవర్ధని ని స్థానికులు తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని నిందితుడు భాస్కర్ ని అరెస్టు చేశారు.

## హోంగార్డ్ ఉద్యోగుల ఆరోగ్య భీమాపథకంపై అవగాహన సదస్సు





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

హోంగార్డు ఉద్యోగుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ ఉన్నతాధికారులు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యాక్సిస్ బ్యాంక్, బజాజ్ అలియాంజ్ సాధారణ భీమా భాగస్వామ్యంతో తక్కువ ధరలో 33 లక్షల ఆరోగ్య భీమా పథకం ద్వారా హోంగార్డ్ ఉద్యోగులు పొందే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కళ్యాణ మండపంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి నిర్వహించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుశీల్ సింగ్, నరసయ్య ఆర్ఐ పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం యాచకులకు రగ్గులు అందజేత

### టీ టైప్స్ అధినేత యదారి శివ రామకృష్ణ



అక్షర కలం /భద్రాచలం

భద్రాద్రి జిల్లా బూర్గంపాహడ్ మండలం సారపాక టీ టైప్స్ ( పెట్రోల్ బంక్ దగ్గర) అధినేత మరియు విలేకరి ఆయన యదారి శివరామకృష్ణ తన తండ్రి గారైన కీర్తిశేషులు ఎదారి సీతారాములు జ్ఞాపకార్థంగా భద్రాచలం సారపాక మరియు బూర్గంపాడు గ్రామాలలో బస్టాండ్ నందు ఆలయాల వద్ద గల యాచకులు, పేదవారు ఎముకలు కొరికే చలితో ఇబ్బంది పడుతున్న దృశ్యాలను చూసి చలించిపోయి వారికి తన వంతు బాధ్యతగా సహాయం అందించాలని దృక్పథంతో తన సొంత ఖర్చులతో సుమారు ఎనభై మందికి రగ్గులను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యదారి శివరామకృష్ణ మాట్లాడుతూ యాచకులు, పేద వారు చలికాలం బయట బస్టాండ్ వద్ద, ఆలయాల వద్ద ఎముకలు కొరికే చలిలో వణుకుతూ నిద్రిస్తున్న వారిని చూసి వారికి చలి తీవ్రత నుండి కొంత ఉపశమనం కలిగించడానికి నా వంతు సహాయంగా వారికి రగ్గులను అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు, ఇకపై ఇదేవిధంగా మా నాన్న జ్ఞాపకార్థం పై మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని, అదేవిధంగా మా నాన్నగారు స్వర్గస్తులైన రోజు డిసెంబర్ పదమూడో వ తేదీన కావున ఆరోజున సారపాక గ్రామంలో టీ టైప్స్ (పెట్రోల్ బంక్ దగ్గర) టీ టైప్స్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేయాలని నిశ్చయించుకున్నాని ఆ కార్యక్రమాన్ని కూడా పెద్ద మనసుతో విజయవంతం చేయాలని కోరారు. ఈ రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు నడిపించిన మా మిత్రులు గార్లపాటి సుధాకర్, బనాల రాజా, మరియు గంటా సాయి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో యదారి సాయి విష్ణు, యదారి సాయి మనోజ్, యదారి అచ్చారావు, నరసమ్మ, యదారి దుర్గ, నందిని, ఆర్.వెంకట్, పాల్గొన్నారు.



## అగరు బత్తి తయారు యూనిట్ ని ప్రారంభించిన డి జి.సౌమ్య మిశ్రా. ఐ పి ఎస్





అక్షర కలం/భద్రాచలం

భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ లో అగురుబత్తి నూతన యూనిట్ ని ప్రారంభించిన తెలంగాణ జైలు శాఖ డీజీ సౌమ్య మిశ్రా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్ర భద్రాచలం దేవస్థానాల్లో ప్రతిరోజు సమర్పించే పుష్పాలను సేకరించి, వాటిని బొగ్గు లేకుండా, పర్యావరణ రహిత, అగరు బత్తీలుగా మార్చడమే ఈ యూనిట్ ఒక ప్రత్యేకత అని ఆమె అన్నారు పర్యావరణ పరిరక్షణతో పాటు ఖైదీలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించేందుకు ఈ నమూనా దోహదపడుతుందని ఆమె అన్నారు జైళ్లు కేవలం నిర్బంధ కేంద్రంగా కాకుండా పరివర్తన నైపుణ్య, అభివృద్ధి, కొత్త ఆశల కేంద్రాలుగా ఉండాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, ఐ ఏ ఎస్, ఐజి ప్రిజన్స్ మురళి బాబు, వరంగల్ రేంజ్ డిఐజి ప్రిజన్స్ సంపత్, భద్రాచలం స్పెషల్ జైల్ సూపరిండెంట్ ఉపేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోవాలాలు విద్యార్థులను పరిమితిని మించి ఎక్కిస్తే సహించేది లేదు- ట్రాఫిక్ సీఐ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే సహించేది లేదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం పాఠశాలల వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ



చేశారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు, స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లతో కిక్కిరిసిపోయి ప్రయాణిస్తున్నారని గుర్తించి జరిమానా విధించారు. ఇలా ప్రయాణాలు చేయటం సరైంది కాదని.. చిన్న పొరపాటు జరిగినా ఘోరం తప్పదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం కూడ రోడ్డు భద్రతా నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించటమే అని అన్నారు. ఈ రకమైన నిర్లక్ష్యపు రవాణా పద్ధతుల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని సూచించారు.

## బాలల హక్కులను కాపాడాలి...

మెదక్, నవంబరు20(అక్షర కలం):-

మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా, ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ శ్రీ ఉప్పలయ్య మాట్లాడుతూ బాలలందరు తమకు ప్రసాదించిన హక్కులైన జీవన హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు మరియు పాల్గొనే హక్కులను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. పిల్లలందరికీ కార్మికత్వం, బాల్య వివాహాలు, వేధింపులు అక్రమ రవాణా వంటి వాటి నుండి రక్షణ పొందే హక్కు ఉంది అని ప్రమాదకరమైన పనులు చేయమని ఎవరు చేయమని బలవంతం చేయకూడదు అని ఏవిధమైనా హాని చేసేందుకు ప్రయత్నిస్తే. వెంటనే నమ్మకమైన పెద్దలకు చెప్పాలి అని తెలిపారు. పిల్లలందరికీ సురక్షితంగా జీవించే హక్కు ఉన్నదని ప్రతి ఒక్క బాలలు ప్రపంచానికి స్వాగతించబడాలి అని ఏ బాలికను గర్భంలోనే చంపకూడదు అని అక్రమ దత్తతకు




ఇవ్వకూడదు అని పుట్టిన ప్రతి బిడ్డను నమోదు చేసి వారికి ఓ అందమైన పేరు మరియు గుర్తింపు ఇవ్వాలి అని తెలిపారు.పిల్లలందరికీ సరైన విద్య పోషకాహారం ఆరోగ్య సేవలు లభించాలి అని శారీరక, మానసిక, బావోద్వేగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు కల్పించాలి అని తెలిపారు. పిల్లలందరూ తమ అభిప్రాయాలు, భావనాలు, ఆలోచనలు స్వేచ్ఛగా చెప్పే హక్కు కలిగి ఉంటారు. వారు కోరుకున్న కార్యక్రమాలలో పాల్గొనాలి. క్రీడలు క్లబ్బులు, స్కౌట్స్ గైడ్స్, , స్కౌట్స్ గైడ్స్, ఎ సి సి ఎన్ ఎస్ ఎస్ కళలు చిత్రలేఖనం, రచన, నృత్యం, వక్తృత్వం మొదలైనవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హసీనా గారు పిల్లందరూ పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాల్లో క్రీడలలో పాల్గొనాలని వచ్చిన ఏ అవకాశాలను వదులుకోవద్దని తెలిపారు ఈకార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో, నృత్యాలతో అలరింపచేశారు. మరియు బాలల హక్కులకు సంబంధించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హసీనా మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సి డబ్ల్యు సి మెంబర్ ఉప్పలయ్య, మెదక్ సిడీపీఓ వెంకటరమణమ్మ, డి ఎల్ ఎస్ ఏ ప్యానెల్ అడ్వకేట్ నాగరాజు, ఎస్ హెచ్ ఈ టీం నుండి ప్రమీల భరోసా ఎస్ ఐ సుచిత డి ఎం హెచ్ ఓ కార్యాలయం నుండి డా, హరిప్రసాద్, పారామెడికల్ శంకర్ సీనియర్ సిటిజెన్ పవన్ మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఆంజనేయులు, శ్రీనివాస్, బాలనర్సింలు శంకర్, భరత్, సరిత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది గంగాధర్, అశోక్, రాజేశ్వరి, సరితా మంజుల, ప్లాన్ ఇండియా కో ఆర్డినేటర్ రాహుల్, వెంకటేశ్వర్లు, సుజాత, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్య.

### – శ్రీవాణి విద్యా మందిర్ హై స్కూల్.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,20)



మరికల్ మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ వారు నిర్వహించిన భగవత్ గీతా కంఠస్థ పోటీల్లో బహుమతులు సాధించి జిల్లా స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు శ్రీవాణి పాఠశాల యాజమాన్యం శ్రీమతి %ం% శ్రీ పూర్ణిమ వెంకటేశ్వర్లు గారు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వనీతమ్మ గారు అభినందనలు తెలియచేస్తు కృష్ణవేణి (10వ ),మోనిక, నరేందర్(7వ ),అక్షిత (5వ ), మహమ్మద్ నిషు (4వ),భ్రమరాంబిక, మానస, నవ్య, సాత్విక్ రెడ్డి (2వ) మరియు రితిక్షశ్రీ (1వ తరగతి) విద్యార్థులను మరియు ఉపాధ్యాయుడు రామాంజనేయులు గారిని సన్మానించడం జరిగింది.లి ఇదే రీతిలో పాల్గొని జిల్లా స్థాయిలో మరోసారి ఉత్తమ ప్రదర్శన కనపరచాలి అని విద్యార్థులకు తెలియచేయడం జరిగింది.లి ఈ కార్యక్రమం లో విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జీవితానికి వెలుతురునిస్తూ భవిష్యత్‌కు దారి చూపెట్టేవి గ్రంధాలయాలు





## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంధాలయ కేంద్రంలో నిర్వహించిన గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరైనారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి గ్రంధాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి భవిష్యత్ లో స్థిర పడాలని ఆకాంక్షించారు.విద్యార్థులు గ్రంధాలయంలో వార్త పత్రికలు, కథల పుస్తకాలు, నావెల్స్ చదివి జ్ఞానాన్ని పెంపొడించుకోవాలని అలాగే ప్రతి రోజు 5 పేజీలు చదివి అలవాటు గా మార్చుకోవాలని కోరారు. ఆదునాతన సౌకర్యాలతో నూతన భవనం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.అనంతరం గ్రంధాలయం వారోత్సవాలులో భాగంగా నిర్వహించినవ్యాస రచన, ఉపన్యాసం పోటీ, చిత్ర లేఖనం పోటీలలో ప్రతిభ చుపిన వారికి బహుమతులు అందజేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లక్ష రూపాయల చెక్కును విరాళంగా గ్రంధాలయముకు అందజేశారు.ఈ కార్యక్రమమునకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ,స్థానిక ప్రతి నిధులు, అధికారులు తదితరులు హాజరైనారు.

# నవంబర్ 21న ప్రతి పల్లెనా ముదిరాజ్ ఆత్మగౌరవ జెండా ఎగరాలి


## - పిడిగం నాగయ్య ముదిరాజ్



అక్షర కలం నల్లగొండ

నవంబర్ 21 తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం మరియు ప్రపంచమత్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో ముదిరాజుల ఆత్మగౌరవ జండా ఎగరవేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ కోరారు నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రం హాలియాలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గోడపత్రిక ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం డైరెక్టర్ జినకల ప్రసాద్ ముదిరాజ్ నిడమనూరుమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ఎలకాని వెంకటేశ్వర్లు ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు పుట్ట దుర్గారావు ముదిరాజ్ సీనియర్ నాయకులు కేశబోయిన దుర్గారావు ముదిరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు దుగ్యాల రాములు ముదిరాజ్ మండాది మల్లేష్ ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి




అక్షరకలం నల్లగొండ

ఈరోజు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరోస్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆఫీస్ నందు భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆమె చేసిన సేవలను గుర్తించి గుర్తు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు కోట్ల సునీతా దేవి మరియు గుండెబోయిన రాములయ్య ఆల్ ఇండియా కృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు సంస్థ జిల్లా క్రమశిక్షణ చైర్మన్ మరియు డబ్బిక రాజా నల్గొండ జిల్లా బీసీ సంఘం నాయకులు సమస్త జిల్లా ఉపాధ్యక్షులు మరియు ముంత వెంకన్న యాదవ్ ఆఫీస్ ఇంచార్జ్ మరియు దాసరి కృష్ణ యాదవ్ నీరుడు రాజయ్య అర్జున్ లక్ష్మి రాములమ్మ సరోజ విద్యాసాగం పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు ప్రణాళిక ప్రకారం మంచిగా చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షర కలం సూర్యాపేట

గురువారం నాగారం మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.పదవ తరగతి విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించారు. గణితం సబ్జెక్ట్ లో కో ఆర్డినేట్ జ్యామెట్రి అభ్యాసముకు చెందిన బిందువులు ఇచ్చి విద్యార్థులచే డిజిటల్ బోర్డు పై గ్రాఫ్ గీపించారు.విద్యార్థులు మ్యాథ్స్ బాగా చేస్తున్నారని ఇలాగే చదివి పదవ తరగతి లో మంచి మార్కులు సాధిస్తేనే భవిష్యత్ బాగుంటుందని తెలిపారు.మధ్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ అమలు చేస్తూ నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని అన్నారు. ప్రాథమి క ఆరోగ్య కేంద్రం సందర్శించి సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సాదారణ, సిజెరియన్ ప్రసవాలు ఎన్ని జరిగాయి అలాగే శ్యామ్, మ్యామ్, ఎనిమియా కేసుల గురించి, పల్లె ధవాఖాన లో వైద్య సేవలు ఎలా అందుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.తదుపరి



ఆగ్రో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రములో తేమ శాతం, రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఎకరానికి ఎంత దిగుబడి వస్తుంది? నిర్వాహకులు ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. సరైనా తేమ శాతం రాగానే కాంటా వేసి మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వేణు మాధవ్, తహసీల్దార్ హరి కిషోర్ వర్మ, మెడికల్ అధికారి నాగరాజు, వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్,ప్రధాన ఉపాధ్యాయులు జ్ఞానే శ్వర్ చారి, సీనియర్ అసిస్టెంట్ షఫి, సెంటర్ ఇంచార్జి దశరద, ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు....

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్దం చేసుకోవాలని అన్నారు. రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలీవరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు..

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మహిళ సాధికారిత కేంద్రం కో ఆర్డినేటర్ చైతన్య

అక్షర కలం సూర్యాపేట





గురువారం తిరుమలగిరి, తుంగతుర్తిమండలాలలోని మామిడాల, గొట్టిపర్తి, రావుల పల్లి, గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమలు నిర్వహించారు. ప్రతి వర్గానికి బాల్య వివాహాల వల్ల కలిగే హానికారక ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, పిల్లల భవిష్యత్‌పై కలిగే ప్రభావాలను వివరించి అవగాహన కల్పించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం మరియు భద్రతను కాపాడటంలో బాధ్యతను వివరించారు.బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు.సమాజంలోని ప్రతి వ్యక్తి చిన్నారుల భవిష్యత్తు రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు . బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థుల సహకారం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి నాగులుమీరా, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సెంటర్ నుండి మహిళా సాధికారత కేద్రం నుండి చైతన్య, వినోద్ఐ సి డి ఎస్ టీచర్స్, రమాదేవి, ఐ సి డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్స్ ఖైరున్నిసా బేగంవారు సయుక్తంగా కలిసి మరియు గ్రామాల్లో క్షేత్రస్థాయి స్కూల్ టీచర్స్ ఆశాలు ప్రభుత్వ ప్రతినిధులు సంబంధిత అధికారులు మరియు సిబ్బంది గ్రామంలో పర్యటించి, ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రములో గ్రామ ప్రజలతో పాటు పిల్లలు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955